
సాక్షి 24|7

సిద్దిపేట

సోమవారం 21-8-2017

మినీ FOCUS 7లో

మొక్కుల దేవుడు



8-9 లో

పొట్లపల్లి ఆధ్యాత్మిక కాంతులతో విరాజిల్లుతోంది. ఇక్కడి స్వయంభూ రాజేశ్వరస్వామి భక్తులపాలిట కొంగుబంగారమై వెలుగొందుతున్నాడు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా స్వామి క్షేత్రాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు.

- హుస్నాబాద్‌రూరల్

మొక్కల భక్తులు



3 లో

హరితహారం కార్యక్రమాన్ని వినూత్నరీతిలో చేపట్టారు. పాములపర్తి, మర్కూక్ గ్రామాల్లో ఆదివారం ప్రతి ఇంటా 12 మొక్కల్ని నాటారు. సోమవారం కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. గ్రామస్తులు ఎంతో శ్రద్ధతో తమ ఇళ్ల ఆవరణలో మొక్కలు నాటుకున్నారు.

- వర్గల్/ములుగు(గజ్వేల్)

పందిరేద్దాం!

- పందిరి సాగుపై రైతుల ఆసక్తి..
- రైతుల నుంచి భారీ డిమాండ్
- ఇప్పటికి 50 యూనిట్లు మంజూరు
- పెండింగ్‌లో 106 దరఖాస్తులు
- 90 శాతం రాయితీనిస్తున్న సర్కారు



గజ్వేల్‌లో పందిరి విధానంలో కూరగాయల సాగు

గజ్వేల్: జిల్లాలో వర్షపాతం ఊరించి ఉసూరుమనిపించడం.. రైతులు ఆధునిక విధానాలను ఇంకా అందిపుచ్చుకోలేక పోవడం వంటి కారణాలతో వ్యవసాయం లాభసాటి కావడం లేదు. ఈ నేపథ్యంలో 'పందిరి' సాగు వైపు రైతులు మళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. సాధారణ సాగుతో పోలిస్తే అధిక దిగుబడులను తెచ్చిపెట్టడమే కాక ఈ విధానంలో రైతుకు శ్రమ కూడా తగ్గుతుందని అంటున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం ఈ సాగుకు చేయూతనిస్తోంది. ఉపాధి జాబ్ కార్డులు కలిగిన ఐదెకరాల్లోపు భూమి కలిగిన రైతులకు 90 శాతం రాయితీపై పందిరి సాగుకు అవకాశం కల్పిస్తున్నారు. జిల్లాకు ఈయేడాది ఇప్పటికే రూ. కోటి నిధులు విడుదల కాగా, 50 యూనిట్లు మంజూరు చేశారు. మరో 106 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. సాధారణ పద్ధతిలో అయితే మొక్కలు నేలపై ఎక్కువగా విస్తరించే అవకాశం ఉండదు. పందిరి విధానంలో మొక్కలు పైకి స్వేచ్ఛగా ఎదుగుతాయి. తరచూ కొమ్మలను కత్తిరించడం వల్ల శాఖోపశాఖలుగా విస్తరిస్తాయి. దీనివల్ల పూత, కాత సరిగా వస్తాయి. గురుత్వాకర్షణ శక్తి అందికాయల సైజు పెరగడమే కాక నాణ్యమైన

- మిగతా 2లో

హమ్మయ్య!



ఫొటో : హుస్నాబాద్‌రూరల్

పాలమ్ముతున్న..

ఈ చిత్రంలోని వ్యక్తి పేరు లావుడ్య నెహ్రూ. గతంలో గుడుంబా తయారు చేసే వాడు. 'గుడుంబా తయారీతో బాగా డబ్బులొచ్చేవి.. కానీ, వారానికి నాలుగు కేసులు.. ఐదారు వేల వరకు దండుగలు కట్టేది. ఇప్పుడు సర్కారు బర్రెలను ఇచ్చింది. వాటిని మేపుతూ పాలమ్ముతున్న. 15 రోజులకు రూ.6 వేలొస్తున్నయి' అని చెబుతున్నాడు. ఇప్పుడు ఎవరితో భయం లేదని, కేసుల ఊసే లేదని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశాడు. చేతి నిండా పని ఉంది. కుటుంబసభ్యులతో సంతోషంగా ఉంటున్నానని అంటున్నాడు. అంతేకాదు, గతంలో తాను గుడుంబా తయారీకి ఉపయోగించిన కుండలను చెట్టెక్కించాడు

(చిత్రంలో.. చెట్టుపై వృత్తంలో ఉన్న గుడుంబా కుండల్ని చూడవచ్చు).

గుడుంబా తయారీ నై..

- బిక్కుబిక్కు బతుకులకు చెల్లు
- గౌరవంగా బతుకుతున్న గిరిజనం
- సారారహిత జిల్లాగా సిద్దిపేట
- 164 మందికి ఆర్థికంగా చేయూత
- కొత్త ఉపాధి మార్గాలతో తండాలు తళతళ

తండాలకు మంజూరైన ఉపాధి యూనిట్లు	
ఎస్టీ కార్పొరేషన్	74
బీసీ కార్పొరేషన్	90
ఎస్సీ కార్పొరేషన్	01

సాక్షి, సిద్దిపేట: జిల్లెలగడ్డ.. గుడుంబా తయారీకి అడ్డా. ఈ మారుమూల గిరిజన తండాలో 150 కుటుంబాలు ఉంటాయి. దాదాపు అందరికీ గుడుంబా తయారీయే పని. ఇక్కడ కాసే గుడుంబా సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండతోపాటు, హైదరాబాద్, విజయవాడకూ రవాణా అయ్యేది. సారా తయారీయే కాదు.. దానికి బానిసలైన వారూ ఇక్కడ కనిపిస్తారు. పాతికేళ్ల వయసులోనే భర్తను కోల్పోయిన యువతులు ఈ తండాలో ఉన్నారు. ఇదంతా ఒకప్పటి మాట. ఇప్పుడీ తండాలో గుడుంబా తయారీ, తాగడం నిషేధం. గుడుంబా తయారైన చోటే క్షీరధారలు కురిపిస్తున్నారు. ఎప్పుడు ఎక్సైజ్ అధికారులు దాడులకు వస్తారో.. ఎవర్ని జైలుకు తీసుకుపోతారోనని బిక్కుబిక్కుమంటూ గడిపే తండావాసులు గౌరవప్రదమైన జీవనాన్ని గడుపుతున్నారు. కొత్త ఉపాధి మార్గాలతో ఆత్మవిశ్వాసంతో బతుకుతున్నారు. జిల్లెలగడ్డనే కాదు, జిల్లాలోని గుడుంబా తయారీ ప్రాంతాలన్నింటా ప్రస్తుతం ఇటువంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. సిద్దిపేట జిల్లాను సారారహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, ఎక్సైజ్, పోలీస్ అధికారులు పెద్ద కసరత్తే చేశారు. ఈ క్రమంలో మొదట గుడుంబా తయారీదారులను గుర్తించారు. తండాలకు, గ్రామాలకు వెళ్లి గుడుంబా తాగడం వల్ల కలిగే అనర్థాలను, తయారు చేయడం వల్ల కోల్పోయే గౌరవం, భవిష్యత్తు గురించి వివరించారు. మొదట గుడుంబా తయారీకి కీలకమైన బెల్లం, పటిక సరఫరాను నిలిపి వేశారు. అవి అమ్మే వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. హుస్నాబాద్,

- మిగతా 2లో

సుదర్శన్ అరెస్టు అన్యాయం

మహాజన సమాజం రాష్ట్ర కో–కన్వీనర్ సిద్ధేశ్వర్

గజ్వేల్‌రూరల్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో శ్రీనివాస్(సుదర్శన్) తనవంతు క్రియాశీలక పాత్రను పోషించారని మహాజన సమాజం రాష్ట్ర కో–కన్వీనర్ సిద్ధేశ్వర్ గుర్తుచేశారు. ఆయనిక్కడ మాట్లాడుతూ రెండేళ్లుగా ఉన్నతమైన సమాజ నిర్మాణం కోసం పరితపిస్తూ... అంబేద్కర్, పూలే ఆలోచన విధానంలో పనిచేస్తున్నారన్నారు. 2017 ఏప్రిల్ 20న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన 'మహాజన సమాజం' సంస్థ ఆవిర్భావంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ వ్యవస్థాపకులుగా... రాష్ట్ర కన్వీనర్‌గా శ్రీనివాస్ (సుదర్శన్) నియమితులయ్యారన్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఉన్న సమయంలో శనివారం కనీసం అతని భార్యకు ఎక్కడికి తీసుకువెళ్తున్నారో చెప్పకుండా అక్రమంగా అరెస్టు చేయడం సరి కాదన్నారు. ఈ ఘటనను మహాజన సమాజం ఖండిస్తున్నట్లు చెప్పారు. మహాజన సమాజం రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్కా కిషన్, షకిల్‌పాష తదితరులు సిద్ధేశ్వర్ వెంట ఉన్నారు.

లోక కల్యాణం కోసం చండీ సప్తశత హోమం



దేవాలయంలో చండీ సప్త శత హోమాన్ని నిర్వహిస్తున్న భక్తులు

కొండపాక(గజ్వేల్): దుద్దెడలో కాకతీయుల కాలంలో నిర్మించిన స్వయంభు శంభు దేవాలయంలో చండీ సప్త శత హోమాన్ని ఆదివారం లోక కల్యాణార్థం నిర్వహించారు. దేవాలయ చైర్మన్ గొల్లపల్లి రాంమూర్తిశర్మ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన దాతలు గౌరిశెట్టి వినోద్, చంద్రకళ దంపతులు హోమానికయ్యే ఖర్చులు భరించి నిర్వహించారు. నేటి నుంచి ఏడాది పాటు ప్రతీ నెల హోమాన్ని నిర్వహిస్తామని రాంమూర్తి శర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ యజ్ఞ యాగాలు జరిగిన ప్రాంతం సుభిక్షంగా ఉంటుందన్నారు. కాకతీయుల కాలం నాటి స్వయంభు శంభు దేవాలయం మహిమాన్వితమైందని చెప్పారు. హోమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు అనంతుల నరేందర్, మంచాల శ్రీనివాస్, దేశాయిరెడ్డి, గోనె శ్రీనివాస్, కమ్మరి శ్రీని వాస్, పబ్బోజు రాజయ్యచారి పాల్గొన్నారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలి

టీజేఏసీ జిల్లా చైర్మన్ సడిమెల యాదగిరి



మాట్లాడుతున్న టీజేఏసీ జిల్లా చైర్మన్ సడిమెల యాదగిరి

చిన్నశంకరంపేట(మెదక్): నిరుద్యోగులు గంపెడశాతో ఎదరుచూస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్లను వెంటనే విడుదల చేయాలని టీజేఏసీ జిల్లా చైర్మన్ సడిమెల యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శాసనసభ సాక్షిగా సీఎం కేసీఆర్ 2 లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు వేస్తానని చెప్పినా.. నేటికీ వాస్తవరూపం దాల్చడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల కోసం క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై టీజేఏసీ నిరంతర పోరాటం చేస్తోందన్నారు. మెదక్ పట్టణంలో అక్రమ లేఅవుట్లతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు అక్రమ లే అవుట్లను నిరోధించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట టీ జేఏసీ కోచైర్మన్ దూడ యాదేశ్వర్, తూప్రాన్ డివిజన్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, చిన్న శంకరంపేట మండల టీజేఏసీ నాయకులు కొల్కూరి శర్వారెడ్డి, రామచంద్రం, నర్సింలు, భిక్షపతి, జనార్దన్, బాలమల్లు పాల్గొన్నారు.

హమ్మయ్య!

▶మొదటిపేజీ తరువాయి

నంగునూరు, చేర్యాల మండలాల్లో దాదాపు 550 గుడుంబా తయారీదారులను గుర్తించి వారి జీవన విధానం తెలుసుకున్నారు. అందరికీ కౌన్సెలింగ్ నిర్వహించి, క్రమంగా మార్పు తెచ్చారు.

165 కుటుంబాలకు చేయూత

గుడుంబా తయారీయే జీవనాధారంగా ఉంటూ, తరచూ కేసులు నమోదవుతున్న 165 కుటుంబాలను ప్రధానంగా గుర్తించారు. వీరందరికీ ఎస్టీ, బీసీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా ప్రతీ కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందచేశారు. వీటి ద్వారా గొర్రెలు, మేకలు, పాడి గేదెలు, కిరాణా, కంగన్‌హాల్, టెంట్‌హౌస్, ఆటో ట్రాలీలు, ప్యాసింజర్ ఆటోలు మొదలైన రూపాల్లో స్వయ ఉపాధి కల్పించారు. ఈ కుటుంబాలన్నీ ఇప్పుడు చేతినిండా పనితో గౌరవంగా బతుకుతున్నాయి. ఠాణాల మెట్లెక్కుతూ మనశ్శాంతిని పోగొట్టుకున్నామని, ఇప్పుడు దాన్ని పొందుతున్నామని వీరంతా చెబుతున్నారు.

మారిన గిరిజనుల జీవన శైలి

తండాల నుంచి వేల లీటర్ల సారా రవాణా చేసిన గిరిజనులు ఇప్పుడు రోజూ 300 లీటర్ల పాలు ఉత్పత్తి చేస్తున్నారు. తండాలో ఎక్కడిపడితే అక్కడ బట్టీలు పెట్టిన గిరిజనులు వాటిని ధ్వంసం చేశారు. కేసుల పాలై కోర్టుల చుట్టూ తిరిగి మనశ్శాంతి లేని జీవితం ఎందుకనే ఆలోచనతో గుడుంబా తయారీతో పాటు తాగడం కూడా మానేశారు. మహిళలు గ్రూపులుగా ఏర్పడి రుణాలు తీసుకొని, బయట మరికొందరి దగ్గర అప్పులు తెచ్చుకొని మేకలు, గొర్రెలు పెంచుతూ జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయ బావుల్లో నీళ్ల ఉన్న వాళ్ల వ్యవసాయంతో పాటు పశుపోషణను ఎంచుకున్నారు. మరికొందరు కూలీ పనులతో బతుకుదెరువు కల్పించుకుంటున్నారు. గుడుంబా తయారు చేసేటప్పుడు పోలీసోళ్లు వస్తే ఉరుకులు పరుగులు పెట్టి, కంటి మీద కునుకు కరువైన వారంతా ఇప్పుడు మారిన జీవశైలితో గౌరవప్రదంగా బతుకుతున్నారు.

బతుకులు బాగుపడ్డాయ్..



సర్కారోళ్లు చేసిన సాయంతో మూడు ఆవులను కొన్నం. ఇప్పుడు నేను, నా కొడుకు ఇద్దరు బాయి దగ్గరనే పనులు చేస్తు ఆవులను పెంచుతున్నం. రోజుకు 20 లీటర్ల పాలు ఇస్తన్నయి. మొదటి 15 రోజుల బిల్లు 8 వేలు వచ్చింది. దాణా, మందుల ఖర్చులు పోను రూ.5 వేలు చేతుకు వస్తున్నయి. గుడుంబా తయారు చేసేటప్పటి కంటే ఇప్పుడే బతుకులు బాగున్నాయి. అప్పుడు ఎప్పుడూ పోలీసోల్లతో తిప్పలు ఉండేది. గిప్పుడు ఏ భయం లేదు. పాలమ్ముతూ దొరల్లెక్క బతుకుతున్నం.

– గుగులోతు రాజమ్మ, జిల్లెలగడ్డ

ఆత్మగౌరవం పెరిగింది

తండాలో పోలీసులు, ఎక్సైజ్ అధికారులు అంటేనే హడల్.. మేం వస్తున్నామంటే.. ముసలి వాళ్ళ, చిన్న పిల్లలు మినహా అందరూ పారిపోయేవారు. కానీ ఇప్పుడు వారిలో ఆత్మగౌరవం పెరిగింది. తండాలకు వెళ్లినా.. ఇతర కార్యాలయాలకు వెళ్లినా వారు కృతజ్ఞత చూపడం సంతోషంగా ఉంది. ఇదే ఒరవడిని కొనసాగించేందుకు మా సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఎవరూ పక్కతోవ పట్టకుండా అప్రమత్తం చేస్తున్నాం. ప్రస్తుతానికి సిద్దిపేట సారారహిత జిల్లాగా మారింది.

– విజయేందర్‌రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్

'పందిరే'ద్దాం!

▶మొదటిపేజీ తరువాయి

ఉత్పత్తులు వస్తాయి. పందిరి విధానంలో నీరు, ఎరువుల వినియోగం కూడా తక్కువే. మొక్కలకు పోషకాహారం నేరుగా అంది మంచి ఫలితాలు వస్తాయి. పంటకాలం పెరిగి రైతుకు ఎక్కువ లాభం చేకూరే అవకాశముంటుంది.

మొక్కల మధ్య దూరం...

పందిరి సాగులో మొక్కల మధ్య 6 నుంచి 10 అడుగుల దూరం పాటించాలి. దీనివల్ల కలుపు నివారణ జరిగి, ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడి తగ్గుతుంది. సాధారణ పద్ధతుల్లోనైతే పంటల్లో విపరీతమైన కలుపు ఏర్పడి మొక్కలకు అందించే పోషకాహారం అంతా కలుపే స్వీకరిస్తుంది. దానివల్ల దిగుబడి 30 నుంచి 40 శాతం పడిపోతుంది.

ఎకరాకు అయ్యే ఖర్చు తక్కువే..

ఎకరాలో పందిరి సాగు పద్ధతిలో రూ.1.12 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇందులో ఉపాధి హామీ పథకం ద్వారా 90 శాతం వరకు సబ్సిడీ ఇస్తారు. ఎకరాలో పందిరి విధానాన్ని అమర్చుకోవడానికి 150కి పైగా కడీలు, ఒకటిన్నర టన్నుల జీఐ వైరు అవసరం. వీటిని సమకూర్చుకోవడానికి ప్రభుత్వం మెటీరియల్ కోసం రూ.93 వేలు, బిగింపు, కూలీల ఖర్చుల కోసం రూ. 19.400 అందజేస్తోంది.

రైతుల నుంచి డిమాండ్ ఉంది..

ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డులు కలిగిన రైతులకు పందిరి సాగుకు 90 శాతం సబ్సిడీ కింద రూ.లక్షా 12 వేలు ప్రభుత్వం అందిస్తుంది. ఇది కూరగాయలు సాగు చేసేవారికి మహత్తర పథకం. ఈ పథకానికి జిల్లాలో భారీ స్పందన లభిస్తోంది. రైతుల నుంచి వస్తున్న దరఖాస్తుల సంఖ్య కూడా పెరుగుతోంది. మరిన్ని నిధులు కావాలని ప్రభుత్వాన్ని కోరతాం. ఆసక్తి కలిగిన రైతులు గ్రామస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఎంపీడీవోల ద్వారా మాకు దరఖాస్తులు అందజేస్తే నిధులు మంజూరు చేయిస్తాం.

– జిల్లా నీటియాజమాన్య సంస్థ (డ్వామా) అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ స్వామిగౌడ్

చీడపీడల ప్రభావం తక్కువే..

'పందిరి' సాగులో చీడపీడల ప్రభావం తక్కువేనని అధికారులు చెబుతున్నారు. నేలపై కాకుండా మొక్కలు పైకి పాకడం వల్ల కలుపు ముప్పు లేక ఈ పరిస్థితి ఉంటుంది. సహజంగా కలుపు మొక్కల ద్వారానే చీడపీడల ప్రభావం ఉంటుంది కాబట్టి రైతుకు ఈ పద్ధతితో శ్రమ కూడా తగ్గుతుంది.

'పందిరి' సాగు రకాలు

తీగజాతి కూరగాయలు బీర, సొర, కీర, కాకర, పొట్ల, దొండ, టమాట

సాక్షరభారత్ అభ్యాసకులకు ఎన్ఐఓఎస్ పరీక్షలు

రాష్ట్ర పరిశీలకురాలు విజయలక్ష్మి

కౌడిపల్లి(నర్సాపూర్): రాష్ట్రవ్యాప్తంగా సాక్షరభారత్ అభ్యాసకులకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కూల్(ఎన్ఐఓఎస్) పరీక్షలు నిర్వహించినట్లు సాక్షరభారత్ రాష్ట్ర పరిశీలకురాలు విజయలక్ష్మి తెలిపారు. ఆదివారం మండలంలోని తునికి, రాజిపేట గ్రామాల్లో సాక్షరభారత్ వీసీఓల ఆధ్వర్యంలో అభ్యాసకులకు నిర్వహించిన ఎన్ఐఓఎస్ పరీక్షలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది రెండో విడత సాక్షరభారత్ అభ్యాసకులకు పరీక్షలు నిర్వహించామన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అభ్యాసకులకు వీలైన సమయంలో పరీక్షలు రాసే అవకాశం కల్పించామన్నారు. రాష్ట్రంలో 1.20 లక్షల మంది పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఉమ్మడి కౌడిపల్లి (చిలిప్‌చెడ్) మండలంలోని వివిధ గ్రామాల్లో 230 మంది హాజరైనట్లు ఎంసీఓ శంకర్ తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ గోవిందరావు, ఉమ, వీసీఓలు పాల్గొన్నారు.

రైతుల కోసమే 24 గంటల జలాభిషేకం

- రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురియాలి
- ముత్తాయికోట శివాలయ పూజారి గోవింద్ మహరాజ్

హవేళిఘణాపూర్(మెదక్): రైతుల కోసమే శ్రీ సిద్ధేశ్వర స్వామికి 24 గంటల పాటు నిరంతరాయంగా జలాభిషేకం చేసినట్లు ఆలయ పూజారి గోవింద్ మహరాజ్ చెప్పారు. హవేళిఘణాపూర్ మండలం ముత్తాయికోట గ్రామ శివారులో వెలసిన శ్రీసిద్ధేశ్వర స్వామి మహిమ గల దేవుడని స్థానికుల నమ్మకం. రాష్ట్రంలో పంటలకనుగుణంగా సరైన వర్షాలు పడకపోవడంతో ఆలయ పూజారి గోవింద్ మహరాజ్ శ్రీసిద్ధేశ్వర స్వామి(లింగం)కి 24 గంటల పాటు జలాభిషేకం చేయాలని సంకల్పించారు. జలాభిషేకం కోసం ఆలయ పెద్దలతో చర్చించారు. ఈ నెల 19న సాయంత్రం 7 గంటలకు ముహూర్తం నిర్ణయించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జలాభిషేకం ప్రారంభించారు. పంటలు సమృద్ధిగా పండటంతో పాటు పాడిపశువులు ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో జలాభిషేకం చేశారు. మెదక్, కూచన్‌పల్లి, ఫరీద్‌పూర్, సర్ధన, మద్దుల్‌వాయి, హవేళిఘణాపూర్, తొగిట తదితర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సాయంత్రం 7.30 గంటలకు స్వామి వారికి మహాలంకరణ అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో రంజీత్‌కుమార్, బస్వరాజ్, నాగరాజు, సురేష్, గోద మల్లేశం, శంకర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



స్వామివారికి జలాభిషేకం చేస్తున్న దృశ్యం

ఇంటికి 'పన్నెండు'..హరితం చూడు

వర్గల్/ములుగు(గజ్వేల్): సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు గడా ఓఎస్డీ హన్మంతరావు, డీపీఓ సురేష్‌బాబు ఇంటింటా మొక్కలు నాటే కార్యక్రమానికి ఆదివారం మర్కూక్ మండలం పాములపర్తి, మర్కూక్ గ్రామాల నుంచి శ్రీకారం చుట్టారు. ఎంపీడీఓ మొదలుకొని పంచాయతీ కార్యదర్శి వరకు, ఐకేపీ, ఉపాధి హామీ యంత్రాంగం, యువకులు, స్వయం సహాయక సంఘాల మహిళలను కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. స్వీయ పర్యవేక్షణలో రెండు రోజుల పాటు ఇంటి ఆవరణలో మొక్కలు నాటించడానికి గడా అధికారి, డీపీఓలు నిమగ్నమయ్యారు. పాములపర్తిలో 940 ఇళ్లు, మర్కూక్‌లో 935 ఇళ్లు ఉన్నాయి. ప్రతి ఇంటికీ 12 మొక్కలు పంపిణీ చేశారు. వాటిని ఇంటి ఆవరణలో నాటించే వరకు వార్డులవారీగా ఒక్కో అధికారికి, యువకులు, మహిళలకు బాధ్యతలు అప్పగించారు. వార్డులవారీగా మొక్కలు ఇళ్లకు చేరేలా వాహనాలను సమకూర్చారు. రెండు లేదా మూడు రోజుల్లో ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటా మొక్కలు నాటే ప్రక్రియ ముగియాలని అధికారులు పేర్కొన్నారు.

- పాములపర్తి, మర్కూక్‌లో శ్రీకారం
- మహిళలు, యువత భాగస్వామ్యం
- ఇంటింటికీ 12 మొక్కలు పంపిణీ
- పర్యవేక్షించిన గడా ఓఎస్డీ హన్మంతరావు, డీపీఓ సురేష్‌బాబు

ఉద్యమంలా...

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉద్యమంలా... ఇంటి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఆదివారం జిల్లాలోని మర్కూక్, పాములపర్తి గ్రామాల నుంచి శ్రీకారం చుట్టామని గడా ఓఎస్డీ హన్మంతరావు పేర్కొన్నారు. పాములపర్తిలో డీపీఓ సురేష్‌బాబుతో కలిసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఇంటికి కొబ్బరి చెట్టుతో కలిపి 12 మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఫలాలు, నీడనిచ్చే, పూలు పూచే మొక్కలు ఉన్నాయన్నారు. రెండు గ్రామాల్లో దాదాపు 2 వేల ఇళ్లు ఉండగా 24 వేల మొక్కలు తెప్పించినట్లు చెప్పారు. ప్రత్యేకంగా 2 వేల కొబ్బరి చెట్లు తెప్పించినట్లు తెలిపారు. మండల యంత్రాంగానికి వార్డులవారీగా పని విభజన చేసి బాధ్యతలు అప్పగించామన్నారు. పాములపర్తి, మర్కూక్‌లో యువకుల భాగస్వామ్యం అధికంగా ఉందన్నారు. రెండు నుంచి మూడు రోజుల్లో ఈ రెండు గ్రామాల్లో ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటే ప్రక్రియ సంపూర్ణమవుతుందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ జిల్లాలోని అనేక మండలాల్లో ఇంటింటా మొక్కలు నాటే కార్యక్రమం మొదలైందన్నారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భాగస్వాములు కావాలన్నారు. రెండు మండలాల ఎంపీడీఓలు శ్రీనివాస్, దిలీప్‌కుమార్, సర్పంచులు మ్యాకల చంద్రకళ కనకయ్య, నర్సింలు, నాయకులు రాజేష్‌గౌడ్, రాంరెడ్డి, మాధవరెడ్డి, పాండు గౌడ్ తదితరులు కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.


పాములపర్తిలో మొక్కలు నాటుతున్న గడా ఓఎస్డీ తదితరులు


కొబ్బరి మొక్కలను పంపిణీ చేస్తున్న అధికారులు

సీఎం కేసీఆర్ వస్తారనే భావనలోనే..

పెద్ద ఎత్తున అధికారులు, అదే స్థాయిలో యువత, మహిళలు భాగస్వాములుగా పాములపర్తి, మర్కూక్‌లో జరిగిన ఇంటింటా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ లాంఛనంగా ప్రారంభిస్తారని ప్రచారం కొనసాగింది. అధికారులు సైతం అదే భావనలో ఉండిపోయారు. సాయంత్రం ఫాంహౌజ్ నుంచి సీఎం హైదరాబాద్‌కు వెళ్లిపోయే వరకు అదే ఉత్కంఠ కొనసాగింది.

ఘనంగా బోనాల పండుగ


బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

నంగునూరు(సిద్దిపేట): శ్రావణమాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పిల్లాపాపలను చల్లంగా చూడాలని కోరుతూ గట్లమల్యాల, నర్మేటలో గ్రామస్తులంతా బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్లు, బోనాలతో పోచమ్మ, పెద్దమ్మ దేవాలయాలకు తరలివెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. నంగునూరులోని నల్లపోచమ్మ దేవాలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ముడుపులు చెల్లించారు. అక్కడే వనబోజనాలు నిర్వహించారు.

'రాజీవ్ సేవలు ఎనలేనివి'

సిద్దిపేట జోన్: మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ 73వ జయంతి ఉత్సవాలను ఆదివారం సిద్దిపేటలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ రహదారి పొన్నాల దాబాల వద్ద పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌వర్మ, నాయకులు గంప మహేందర్ రావు, బొమ్మల యాదగిరి, వహీద్‌ఖాన్, ఖలీమ్, అత్తు తదితరులు పాల్గొన్నారు. యుజవన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ వహీద్ ఆధ్వర్యంలో రాజీవ్ జయంతి వేడుకలు జరిగాయి. నాయకులు శ్రీహరి, బాలు, అమీర్, ఇమ్రాన్, రియాజ్, ఫరీద్ పాల్గొన్నారు. సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజీవ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవులపల్లి యాదగిరి, నాగరాజు, లక్ష్మి, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.


పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ జయంతి

నంద్యాలలో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం

బెజ్జంకి(సిద్దిపేట): నంద్యాలలోని 4వ వార్డు కోట వీధిపార్కులో ఆదివారం వార్డు ఇన్‌చార్జి వేణుగోపాల్‌తో కలిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో భాగంగా వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాల పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపిస్తే నంద్యాలను జిల్లా, వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని జగన్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వైశ్య కార్పొరేషన్, నిరుపేదలకు ఇళ్లు ఇస్తామని జగన్ తెలిపారని ప్రజలకు వివరించారు. రోడ్డు వెడల్పులో భాగంగా ఇళ్లు కోల్పోయిన వారికి ఎక్కువ నష్ట పరిహారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వీరభద్రస్వామి, గోవిందరెడ్డి, వైశ్య సంఘం నాయకులు కటకం భరత్‌గుప్తా, చంద్రశేఖర్ గుప్తా,రవి కుమార్‌గుప్తా, మేడం సుబలక్ష్మయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.


నంద్యాలలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వర్షాలకు కూలిన ఇళ్లు

దుబ్బాక: శనివారం రాత్రి కురిసిన వర్షాలకు దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో రెండు ఇళ్లు కూలిపోయాయి. ఆకారం గ్రామంలోని శనిగరం గంగమణి, శనిగరం శ్యామకు చెందిన ఇళ్లు కూలిపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో రెండు కుటుంబాలు రోడ్డు పాలయ్యాయి. రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. ఇరువురి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.


కూలిన గంగమణి ఇల్లు

అట్రాసిటీ కేసుపై విచారణ

ఏసీపీ నర్సింహారెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రమైన మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రెబర్తి సర్పంచ్ అందె భూపతిని ముగ్గురు వ్యక్తులు కులం పేరుతో దూశించారని ఇచ్చిన ఫిర్యాదుపై ఏసీపీ నర్సింహారెడ్డి ఆదివారం విచారణ చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో సాక్షులు, సర్పంచ్‌ను విచారించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఏసీపీ మాట్లాడుతూ కేసును పారదర్శకంగా విచారిస్తామని తెలిపారు. ఆయన వెంట చేర్యాల సీఐ చంద్రశేఖర్‌గౌడ్, మద్దూరు ఎస్ఐ ఎన్ వీరేందర్ ఉన్నారు.


సర్పంచ్‌ను విచారిస్తున్న ఏసీపీ

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

[illegible] వాతావరణం

గరిష్టం కనిష్టం

26.0°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు




మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



కొమురవెల్లి ఆలయ సమాచారం

మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ సాధారణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు మల్లికార్జునస్వామిని ఆలయ ముఖమండపం నుంచి అర్థమండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:

ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామి వారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వారబంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవదర్శనం. రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వారబంధనం.

ఆర్జిత సేవలు:

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహనాల పూజలు, ఉ.10:30 నుంచి స్వామి వారి నిత్యకల్యాణం,

రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో సోమవారం గదుల సమాచారం:

రూ.300 గదులు 69 ఖాళీగా ఉన్నాయి,
రూ.600 గదులు 30 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201
ఈఓ రామకృష్ణారావు ఫోన్: 94910 00652
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి పోచయ్య ఫోన్: 95537 83488





Padi-Panta

టమాట అధిక దిగుబడికి

సహజ ఎరువు.. ఆదరువు..

- వ్యవసాయాధికారుల సూచనలు తప్పనిసరి
- టేక్మాల్ వ్యవసాయాధికారి ప్రతాప్‌కుమార్, సెల్: 72888 94440





టేక్మాల్‌లో సాగువుతున్న టమాట పంట

టేక్మాల్(మెదక్): టమాట పంటకు రసాయన ఎరువులకంటే సహజ ఎరువులను వాడాలని టేక్మాల్ వ్యవసాయాధికారి ప్రతాప్‌కుమార్ సూచించారు. టమాట పంటకు ఆశించే పురుగులు, వ్యాప్తి చెందే తెగుళ్ల విషయంలో జాగ్రత్తలు పాటిస్తేనే అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. సమయానుకూలంగా మెలుకువలు పాటిస్తే పంట వృద్ధి చెందుతుందని, పంటలో దిగుబడి కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. యాజమాన్య పద్ధతులతో రైతుల ఇంట సిరులు పండించవచ్చన్నారు. టమాట పంటలకు ఆశించే పరుగులు వ్యాప్తి చెందే తెగుళ్లను అధిగమించి పంటను కాపాడుకునేందుకు ఆయన అందించిన సలహాలు, సూచనలు మీకోసం..

పురుగులు..

కాయతొలుచు పురుగు: లేత ఆకులను, కొమ్మలను తినేస్తుంది. కోత దశలో కాయలను తొలచి నాశనం చేస్తుంది. దీని నివారణకు ఎరపంటగా బంతిని వేసుకోవాలి (ఒక వరుస బంతి మొక్కలు ప్రతి 16 వరుసలకు) టమాట కంటే బంతి నారును 20 రోజుల ముందుగా నాటుకోవాలి. ఎకరాకు 4 లింగాకర్షణ బుట్టలను పెట్టాలి. నాటిన 28,35 రోజులకు ఫ్లూబెండమైడ్ 0.3 మిల్లీలీటరును లీటరు నీటి చొప్పున పిచికారీ చేయాలి

పచ్చదోమ: ఆకుల అడుగు భాగం నుంచి రసాన్ని పీల్చటంవల్ల, ఆకుల చివర్లు పసుపు పచ్చగా మారి క్రమేపీ ఆకు అంతా ఎర్రబడి చివరగా ఆకులు ముడుచుకొని దోనెలాగా కనిపిస్తాయి. దీని నివారణకు డైమిథోయేట్ గానీ, మిథైల్ డెమటాన్ 2 మిల్లీ లీటర్ల మందును పిచికారీ చేయాలి.

రబ్బరు పురుగు: కాయతోలుచు పురుగులవలె ఇది కూడా పంటను నాశనం చేస్తుంది. పురుగుల చివరి దశలో నివారణకు విషపు ఎరలను పెట్టాలి. (10 కిలోల తవుడు+ కిలో కార్బరిల్ 50 పొడి మందును + కిలో బెల్లం తగినంత నీటికి కలిపి పాకం చేసి పులియ పెట్టినది.)

తెగుళ్లు..


నారుకుళ్లు తెగులు: ఈ తెగులు ఆశించడంవల్ల, నారుమడిలో మొక్కల మొదళ్లు కుళ్లిపోతాయి. నారు గుంపులు, గుంపులుగా చనిపోతుంది. విత్తడానికి ముందు తప్పనిసరిగా 3 గ్రాముల థైరం గానీ. మాంకోజబ్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. నారుమడిలో తెగులు కనిపించిన వెంటనే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి నారుమడిని 10 రోజుల వ్యవధితో 2–3 సార్లు తడపాలి.

ఆకుమాడు తెగులు (ఎర్లీబ్‌లైట్): ఆకుల మీద, కాండం మీద గానీ, కాయల మీద గోధుమ రంగుతో కూడిన మచ్చలు ఎర్పడి, క్రమేణా ఆకులు మాడి, ఎండిపోతాయి. మొక్కదశలో ఎప్పుడయినా ఆశించవచ్చు. దీని నివారణకు 3 గ్రాముల కాప్టాన్ గానీ, మాంకోజబ్ గానీ, ప్రోపికొనజోల్ మిల్లీ లీటర్ మందును లీటరు నీటికి 15 రోజుల వ్యవధితో 3 గానీ, 4 సార్లు పిచికారీ చేయాలి.

వడలు తెగులు(బాక్టీరియల్ విల్ట్): మొక్క అడుగు భాగంలోని ఆకులు పసుపు రంగురు మారి, తొడిమతో సహా రాలి, తర్వాత మొక్క వడలిపొయి. చనిపోతుంది. దీని నివారణకు బలమైన మొక్కల నుంచి విత్తనాలను ఎన్నుకోవాలి. తెగులు ఎక్కవగా ఉన్న ప్రాంతాల్లో తెగులును తట్టుకునే బిటి–1 వంటి రకాలను వాడుకోవాలి.

వైరస్ తెగులు (టబాకో మొజాయిక్): తెగులు సోకిన మొక్కల ఆకుల మీద, అక్కడక్కడ పసుపు పచ్చ మచ్చలు ఏర్పడి, ఆకులు ముడుచుకుని, మొక్క గిడసబారి ఎండిపోతుంది. దీని నివారణకు అంతర్వాహిక కీటక నాశనులను పిచికారీ చేయాలి.

టమాట స్పొటెడ్ విల్ట్ వైరస్: టమాట చిగురాకుల పైభాగంలో ఈనెలు గోధుమ వర్ణానికి మారి, ఆకుల మీద పసుపు రంగు మచ్చలు ఏర్పడి, మాడిపోతాయి. మొక్కలు గిడసబారి, పూత పిందె పట్టక ఎండిపోతాయి. దీని నివారణకు తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. తెగులును వ్యాప్తి చెందించే తామర పురుగుల నివారణకు డైమిథోయేట్ గానీ, మిథైల్–డెమటాన్ 2 మిల్లీ లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	125	145

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు



బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండలం పోతారం రోడ్డుపై కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్ నడపడంతో నిండా గుంతలు పడి ధ్వంసమైంది. దాంతో తరచూ వాహనాలు అదుపు తప్పుతున్నాయి. రాత్రి సమయంలో చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాల్సి ఉంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

ప్రహరీతోనే సరి..

కనీస వసతులు కూడా లేకుండా కాంపౌండ్ వాల్‌కే పరిమితమైన మినీ స్టేడియం అలంకారప్రాయంగా మిగిలింది. ప్రభుత్వం క్రీడాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ప్రోత్సాహం లేక గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభ మరుగునపడిపోతోంది.

–బెజ్జంకి(సిద్దిపేట)



నిరుపయోగంగా ఉన్న మినీ స్టేడియం

ఊడిపోయిన మినీ స్టేడియం గేట్



- నిలిచిన మినీస్టేడియం నిర్మాణం
- మౌలిక వసతులూ లేని వైనం
- క్రీడాకారుల అసంతృప్తి

దాదాపు 15 సంవత్సరాల క్రితం బెజ్జంకిలో మినీ స్టేడియం మంజూరయ్యింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో సుమారు ఐదెకరాల స్థలాన్ని కేటాయించారు. చుట్టూ ప్రహరీ కూడా నిర్మించారు. తరువాత దాన్ని పట్టించుకునే నాథుడే లేకపోయాడు. దాంతో ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయి. రాత్రయితే స్టేడియం మందుబాబుల అడ్డాగా మారింది. ప్రహరీకి ఉన్న గేట్ కూడా ఊడిపోయింది. ప్రస్తుతం మైదానాన్ని పశువులు మేపేందుకు ఉపయోగిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై స్థానిక యువకులు, క్రీడాకారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఇటీవల బెజ్జంకి ఎస్‌ఐ అభిలాష్ మైదానాన్ని చదును చేయించారు. క్రీడాకారులకు ఉపయోగపడేలా మైదానం, రన్నింగ్ ట్రాక్ లేక క్రీడాకారులు అసంతృప్తికి గురవుతున్నారు. వసతులలేమితో సరిగా సాధన చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రోజూ రోడ్డుపైనే వాకింగ్ చేయాల్సి వస్తోందని, వ్యాయామానికి తగిన సదుపాయాలు లేవని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మరోవైపు పోలీసు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులు తగిన సామగ్రి, సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షార్ట్‌పుట్, లాంగ్‌జంప్, హైజంప్ తదితర క్రీడల సాధన కోసం తగిన సదుపాయాలు కల్పించి, మైదానాన్ని చదును చేసి వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు. మౌలిక వసతులతోపాటు, బోర్ మోటార్‌ను కూడా ఏర్పాటు చేసి క్రీడాకారులకు ఉపయుక్తంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

అన్ని హంగులతో నిర్మించాలి



బెజ్జంకిలో 15సంవత్సరాల క్రితం మంజూరైన మినీ స్టేడియంలో అన్ని వసతులూ కల్పించి క్రీడాకారులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలి. కనీస వసతులు లేక క్రీడాకారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పోలీస్, ఆర్మీ, తదితర ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు స్టేడియం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

–రజినీకాంత్, బీజేపీ నాయకుడు

మరింత రాణిస్తాం

బెజ్జంకి మినీస్టేడియంలో వసతులు కల్పిస్తే మరింతగా రాణిస్తాం. ఇక్కడి యువకులు క్రీడలపై ఉత్సాహం, ఆసక్తి ఉన్నా సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం మినీ స్టేడియాన్ని తీర్చిదిద్ది వినియోగంలోకి తేవాలి. ఇక్కడ హ్యాండ్‌బాల్ క్రీడాకారులు ఎక్కువగా ఉన్నారు. అందరూ మంచి ప్రతిభ గలవారే. ప్రభుత్వం ప్రోత్సహిస్తే వారు మరింతగా రాణిస్తారు. ఈ ప్రాంతానికి మంచి పేరు తెస్తారు.

–లక్ష్మణ్, క్రీడాకారుడు, బెజ్జంకి

న్యూస్ బాక్స్

గుగ్గిల్లలో స్వచ్ఛభారత్



మోటార్‌కు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గుగ్గిల్ల పాలక వర్గం, బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మూడోవార్డులో ఆదివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. రోడ్డు కిరువైపులా ఉన్న ముళ్ల పొదలను తొలగించారు. బోరుమోటార్‌ను బాగుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్‌గౌడ్, అశోక్, శ్రీనివాస్, కనుకయ్య, భాస్కర్, నవీన్, డీపీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

బెజ్జంకి(సిద్దిపేట):

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని బెజ్జంకి జెడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శరత్‌రావు సూచించారు. మండలంలోని లక్ష్మీపూర్‌లో ఆదివారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షిస్తేనే హరితహారం లక్ష్యం నెరవేరుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దామోదర్, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ అభిలాష్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గుప్త, సర్పంచ్ శంకరయ్య, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్, నర్సింగరావు, ఎండీ. అజీజ్, శేఖర్‌బాబు, భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

ఫారూఖ్‌కు నైతికత లేదు: కాంగ్రెస్

విమర్శలు మానుకోవాలని హితవు

చిన్నకోడూరు(సిద్దిపేట): కాంగ్రెస్ పార్టీని, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిని ఎమ్మెల్సీ ఫారూఖ్ విమర్శిస్తే సహించబోమని యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అత్తు పెర్కొన్నారు. నాయకులు వంగరి నాగరాజు, వహేబ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. పదవుల కోసం పార్టీలు మార్చే ఫారూఖ్ తన వైఖరి మార్చుకోవాలన్నారు. సమావేశంలో సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

ఫారూఖ్‌కు కాంగ్రెస్ రాజకీయ భిక్ష

రాజకీయంగా ఉన్నత పదవులను అందించి గుర్తింపునిచ్చిన కాంగ్రెస్‌ను విమర్శించడం ఎమ్మెల్సీ ఫారూఖ్‌కు తగదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సొప్పదండి చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తల్లిలాంటి కాంగ్రెస్‌ను విమర్శిస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో నాయకులు మీసం నాగరాజు, మహిళా విభాగం డివిజన్ అధ్యక్షురాలు వనం సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

జగ్గారెడ్డిపై విమర్శలు సిగ్గుచేటు

కాంగ్రెస్ పెట్టిన రాజకీయ భిక్షతో ఇంత స్థాయికి ఎదిగి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ వీడి టీఆర్‌ఎస్‌లో చేరిన ఫారూఖ్ హుస్సేన్ జగ్గారెడ్డిని విమర్శించడం హాస్యాస్పదమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిటి శ్రీనివాస్ అన్నారు. రెండు సార్లు కార్పొరేషన్ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా కాంగ్రెస్ చలవతో పదవులు పొందిన ఆయన పార్టీని విమర్శించడం సమంజసం కాదన్నారు. ఫారూఖ్ ఏనాడూ పార్టీ అభ్యున్నతికి పాటుపడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తన కోటా నిధులు పర్సంటేజీలకు అమ్ముకున్న ఫారూఖ్ కాంగ్రెస్‌ను విమర్శించడం సిగ్గుచేటన్నారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి చేసిన అభివృద్ధిలో ఒక శాతం కూడా సిద్దిపేట బాగు కోసం కృషిచేయలేదన్నారు. నాయకులు యాదగిరి, నాగరాజు, లక్ష్మి, నర్సవ్వ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ప్రమాదాలు నివారించాలి



చిన్నకోడూరు(సిద్దిపేట): రాజీవ్‌రహదారిపై చిన్నకోడూరు మండలం రామునిపట్ల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధాన కూడలిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. రాజీవ్‌రహదారిపై ఉన్న గ్రామాల వద్ద సబ్‌వేలు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు నివారించవచ్చు. అవసరమున్న చోట స్పీడ్ బ్రేకర్లు వేయాలి.

–బత్తుల మల్లేశం, గోనెపల్లి

ఖేడ్ సమగ్రాభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించాలి

- కిసాన్‌సభ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి
- ఖేడ్ సమగ్రాభివృద్ధిపై చర్చాగోష్టి



చర్చాగోష్టిలో మాట్లాడుతున్న కిసాన్‌సభ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ప్రాంత సమగ్రాభివృద్ధి, సాగునీటి కోసం రూ.200 కోట్లు కేటాయించాలని కిసాన్‌సభ జాతీయ ఉపాధ్యక్షుడు, సీపీఎం సీనియర్ నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధిపై ఆదివారం చర్చాగోష్టి నిర్వహించారు. కార్యక్రమానికి సారంపల్లి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒక ప్రాంతం అభివృద్ధి సాధించాలంటే సాగునీరు కావాలన్నారు. నారాయణఖేడ్ పక్కనే మంజీరా నది ఉన్నా సాగు నీటికి నోచుకోవడం లేదన్నారు. సాగునీటిని డివిజన్‌లోని ఆరు మండలాలకు అందించేందుకు రూ.200 కోట్లు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం నుంచి వలసలు నివారించాలంటే వ్యవసాయంతో పాటు వ్యవసాయాధారిత పరిశ్రమలను నెలకొల్పాలన్నారు. ప్రాంతంగుండా రైల్వేలైన్ వేయాలన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తీసుకురావాలన్నారు. విద్య, వైద్యం అందక వందల కిలోమీటర్లు వెళ్లి తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రతీ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల, రెసిడెన్షియల్ పాఠశాల నెలకొల్పాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో 500 పడకల ఆస్పత్రిని నెలకొల్పాలన్నారు. చర్చాగోష్టిలో సీపీఎం జిల్లా కార్యదర్శి బీరం మల్లేశం, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అతిమాల మాణిక్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నరిసింహులు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాములు చిస్తి, యూత్‌కాంగ్రెస్ జహీరాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వినోద్‌పాటిల్, జేఏసీ తాలూకా చైర్మన్ మూఢ నారాయణ, నాయకులు ఖాజా, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.సాయిలు, మోర్గి సర్పంచ్ సంజీవులు, సీఐటీయూ నాయకులు చిరంజీవి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు, ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు బస్వరాజ్ పాటిల్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీవన్, నాయకులు బొమ్మ రాములు, నరేందర్, భాస్కర్, బీమసేన, కాన్షీరాం, గాళయ్య, అశోక్, సంతోష్ కుమార్, రాములు, అర్జున్, ఈశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

పోరాటాలను ఉధృతం చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు

- సెప్టెంబర్ 19న రాష్ట్రవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు

సంగారెడ్డిక్రైం: 'కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలను ఉధృతం చేస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం ఆలోచించకుండా పెట్టుబడిదారుల కొమ్ముకాస్తున్నాయి' అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని కేవల్‌కిషన్ భవన్‌లో సీఐటీయూ కార్యకర్తలు, వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను పెట్టుబడిదారులకు చుట్టాలుగా మారుస్తున్నారన్నారు, చికాగో దేశంలో కార్మికులు ఐక్యంగా పోరాడి 8 గంటల పని దినాలను సాధించుకున్నారని గుర్తు చేశారు. చట్టాల రక్షణ కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. యాజమాన్యాలు వివిధ అంశాలను ముందుకు తీసుకొస్తూ కార్మికుల మధ్య చీలికలు తెస్తున్నాయని, వాటిని తిప్పికొట్టి ఐక్యంగా ఉండాలని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తోందన్నారు. షెడ్యూల్ పరిశ్రమల్లోని 52 సంస్థల్లో జీఓల కాల పరిమితి ముగిసిందని, వాటిని సవరించి కొత్త జీఓలను తీసుకురావాలని అన్నారు. కనీస వేతనాల సలహా మండలి తీర్మానం చేసి సీఎం వద్దకు ఫైల్ పంపినా సంతకం చేయడం లేదన్నారు. కార్మికులపై సీఎంకు చిత్తశుద్ధ లేదనే విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కాలపరిమితి ముగిసిన జీఓలను వెంటనే సవరించాలని, కొత్త జీఓలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ 19న రాష్ట్రవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లేశం, సాయిలు, బాగారెడ్డి, ప్రసన్న, మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, దయానంద్, అశోక్, లక్ష్మన్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రవర్ణ రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్న ప్రజలు



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేపల్లి ప్రభాకర్

సంగారెడ్డి జోన్: పల్లె నుంచి ఢిల్లీ వరకు దళిత, ఆదివాసి, ముస్లిం, బలహిన వర్గాలు భూస్వామ్య, అగ్రవర్ణ రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్నారని సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, గోసంరక్షణ దళ్ పేరుతో దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు అల్లరి మూకలకు సహాయ పడుతూ హింసను ప్రేరేపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర, తెలంగాణలో అగ్రవర్ణం పెత్తందారీ, భూస్వామ్య రాజకీయాలు పెచ్చుమీరి ప్రవర్తిస్తున్నాయని అన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన దళితులనే నేరస్తులుగా, అభివృద్ధికి పనికిరాని వారిగా చిత్రికరించేలా పాలన కొనసాగుతోందన్నారు. నేరేళ్ల సంఘటన ఒక రుజువు మాత్రమే అన్నారు. రాజ్యాంగేతర శక్తులైన ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియాలకు ప్రభుత్వం అండదండలు ఇస్తోందన్నారు. దళిత, బహుజన ప్రగతీ శీల ఉద్యమాలను నిర్మిస్తామని వెల్లడించారు. మేథావులు, అభ్యుదయవాదులు తమతో కలిసి రావాలని కోరారు. సమావేశంలో వెంకట్‌రెడ్డి, రియాజ్, స్వామిగౌడ్, సంపగి పద్మ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి


బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

సంగారెడ్డి జోన్: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని టీఎన్‌జీఓ భవన్‌లో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి, బీజేవైఎం జిల్లా ఇన్‌చార్జి ప్రీతమ్‌రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం బీజేవైఎం నాయకులు కంకణ బద్ధులై ఉంటారన్నారు. రానున్న రోజుల్లో యువకులదే రాజ్యమన్నారు. ప్రజా సమస్యలు, యువజనులు, అనాగరిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీజేవైఎం నాయకులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నేటి జాతీయ నాయకులు ఒకప్పుడు బీజేవైఎంలో పని చేసిన వారేనని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. బీజేవైఎం కార్యకర్తలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయజెండాను ఎగురవేయాలని పిలుపు నిచ్చారు. ఉద్యోగ నియామకాలకు కొత్త జిల్లాల ప్రకారం నోటిఫికేషన్ విడుదల చేయాలని, గురుకులాలకు నూతన భవనాలు నిర్మించాలని, సంగారెడ్డి జిల్లాలో కాలుష్యకారక పరిశ్రమలను మూసి వేయాలని, ప్రతి మండలానికి ఒక డిగ్రీ కళాశాలలను నిర్మించాలని, బీడీఎల్, బీహెచ్‌ఈఓ, ఓడీఎఫ్, ఎంఆర్‌ఎఫ్ తదితర పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ నాయకులు అనంతరావు కులకర్ణి, పి.సురేందర్, విజయ్‌కుమార్, పవన్‌కుమార్, నాగరాజు, సంతోష్, రాము, వినోద్, వీరేందర్, బండి వెంకట్, సాయికృష్ణ, మహేష్, నవీన్, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి

టీచింగ్ పోస్టులు



సికింద్రాబాద్ 'గాంధీ'లో 17 పోస్టులకు 17 నింపారు.

ఆదిలాబాద్ నుంచి రొడ్డ దేవిదాస్:

తెలంగాణలోని నాలుగు ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలు నైరాశ్యంలో ఉన్నాయి. 2013లో ఆదిలాబాద్, జగిత్యాల, సికింద్రాబాద్, 2012లో వరంగల్ నర్సింగ్ కళాశాలలు ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటివరకు ఈ కళాశాలల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదు. దీంతో సిబ్బంది కొరత వేధిస్తోంది. వరంగల్ కళాశాల ప్రిన్సిపల్ మినహా అన్ని కళాశాలల్లో ఇన్‌చార్జీలు, డిప్యుటేషన్‌లపైనే ఉన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలేదు. ఉన్న బోధన సిబ్బందిపైనే పనిభారం పెరిగిపోతోంది.

> **తెలంగాణలోని అన్ని కళాశాలల్లో కలిపి 248 టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులకు గాను 179 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.**



నర్సింగ్‌పై నజరేదీ?

> ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు.

నైరాశ్యంలో నర్సింగ్ కళాశాలలు

- **నాలుగు జిల్లాల్లో భర్తీకాని పోస్టులు**
- **248 పోస్టుల్లో 179 ఖాళీ.. 69 భర్తీ**
- **రెగ్యులర్ పోస్టుల్లేవు.. నిధులూ లేవు..**
- **విద్యార్థులకు అందని బోధన**
- **భవనాలులేక ఆస్పత్రి గదుల్లో వసతి**

ఒక్క రూపాయీ రాలె..

నాలుగు జిల్లాల్లోని నర్సింగ్ కళాశాలలకు ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అయినా పరిస్థితి మారుతుందనుకుంటే అదేతీరు కొనసాగుతోంది. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు నాణ్యమైన విద్యాబోధన అందడం లేదు. కళాశాల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు విడుదల చేయలేదు. ప్రతి కళాశాలకు సుమారు రూ.10 కోట్లు అవసరం ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కళాశాల మంజూరుతోనే నిధులు విడుదల చేయాల్సి ఉన్నా.. కేవలం నర్సింగ్ సీట్లు కేటాయించి విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించారు.


ఒక్కపోస్టూ రెగ్యులర్ కాదు

నాలుగు జిల్లాలో వరంగల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మినహా మిగతా జిల్లాల్లో ఇప్పటి వరకు ఒక్క రెగ్యులర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రెగ్యులర్ ప్రిన్సిపల్ ఉంటేనే ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవుతాయి. కానీ.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులకు బోధన కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు. బోధన సమయంలో విద్యార్థినులకు అవసరమైన పరికరాలు, న్యూట్రిషన్, ప్రాక్టికల్ మెటీరియల్, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఎంసీహెచ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా.. ఆ దిశగా ఆలోచన చేయడం లేదు.

రోగుల వార్డుల్లో వసతి



నాలుగు జిల్లాల్లో 850 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఆదిలాబాద్ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల పరిస్థితి దారుణంగా ఉంది. కళాశాలలో ప్రస్తుతం నాలుగు బ్యాచ్‌లలో 160 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఏపీలోని శ్రీకాకుళం, కాకినాడ, కర్నూల్, విజయవాడ, తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వీరికి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. నర్సింగ్ కళాశాలకు ఇప్పటివరకు సొంత భవనం, వసతి గృహం లేవు. దీంతో రిమ్స్ ఆస్పత్రిలోని మూడో అంతస్తులో కళాశాల, రోగుల వార్డులను వసతికి ఉపయోగిస్తున్నారు. భోజనం సైతం మెడికల్ కళాశాల మెనూ నుంచే ఇస్తున్నారు. దీని కోసం రూ. రెండు వేలు తీసుకుంటున్నారు. జగిత్యాలలో కళాశాల భవన నిర్మాణం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ ఏరియా ఆస్పత్రిలో కళాశాల నడుస్తోంది.



ఈ పీడీఎస్‌లో వెనకంజలో ఉన్న జిల్లాలు.. | **ముందంజలో ఉన్నవి**

నల్లగొండ నుంచి బొల్లం శ్రీనివాస్:

ప్రజాపంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానం అమల్లోకి తెస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అమలు చేస్తున్న ఈ-పాస్ (ఎలక్ట్రానిక్ పోర్టల్ అస్సెస్ సర్వీసెస్) విధానం ఫలితాలను ఇస్తుండడంతో దీన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఆహారభద్రత పథకం కింద లబ్ధిపొందుతున్న కార్డుదారుల వివరాలు, ఫోన్ నంబర్లను రెవెన్యూ యంత్రాంగం సేకరిస్తోంది. వీటినన్నింటినీ ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. జూలై 1 నుంచి రెవెన్యూ యంత్రాంగం ఈ కసరత్తు చేపట్టింది.

31 జిల్లాల్లో ఆహార భద్రత కార్డులు
85,42,213

రాష్ట్రంలో తొలిసారిగా ఆహార భద్రత కార్డుల్లో మతాల వారీగా గణన చేశారు. ఈ పాస్ విధానానికి మతాలతో సంబంధం లేకున్నా ప్రభుత్వం ఈ వివరాలు సేకరించింది.



మతాలవారీగా కార్డుదారులు

తొలిసారిగా మతాలవారీగా ఆహార భద్రత కింద లబ్ధి పొందుతున్న కార్డుదారులను గణన చేశారు. మొత్తం 85.42 లక్షల కార్డుల్లో హిందువులవి 37,75,808, ముస్లింలు 5,21,933, క్రిస్టియన్లు 1,39,533, సిక్కులు 1,398, బుద్దిస్టులు 514, జైనులు 572, ఇతర మైనార్టీలు 2,331, ఇతరులవి 3,248 కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రచార కార్యక్రమానికి ఉపయోగించుకునేందుకు ప్రజాపంపిణీ కింద వీరి లెక్కలు తీసి పెట్టింది. అన్ని మతాలకు ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పుకోవడానికి మతాలవారీగా కార్డులదారుల సంఖ్య వివరాలు తీసుకుంది.

ఇక పక్కా లెక్క!

రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఇలా కట్టడి చేస్తారు..

- నిరుపేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దులు దాటి పక్కదారి పడుతోంది.
- దీనికి చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈ – పాస్ విధానాన్ని పక్కాగా అమలు చేస్తోంది.
- ముందుగా ఈ పాస్ విధానంపై డీలర్లు, తహసీల్దార్లు, సివిల్ సప్లయీస్, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.
- ఈ పాస్ మిషన్లు దశలవారీగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల రేషన్ దుకాణాలకు రానున్నాయి.
- ఈ విధానంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లువుతుంది.
- లబ్ధిదారులు దుకాణాలకు వచ్చినప్పుడు వేలిముద్రలు తీసుకుని సరుకులు పంపిణీ చేస్తారు.
- కార్డుపైన ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరైనా వేలిముద్ర వేసి సరుకులు పొందవచ్చు.
- రేషన్ దుకాణానికి సరుకులు వచ్చిన సమాచారం, కార్డుదారులు డీలర్ నుంచి సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే కార్డుదారుల ఫోన్ నెంబర్‌కు వెళ్తుంది.
- డీలర్ వద్ద ఎం-రిజిష్టర్ అనేది ఇక ఉండదు. ఈ పాస్‌లోనే అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయి.
- దీంతో పాటే పోర్టబులిటీ విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు.
- కార్డుదారులు రేషన్ సరుకులు తమకు కేటాయించిన దుకాణాల్లోనే కాకుండా అందుబాటులో ఉన్న ఏ దుకాణం నుంచి అయినా పొందవచ్చు.


31 జిల్లాల్లో 85,42,213 ఆహార భద్రత కార్డులున్నాయి.. 3,12,14,828 మంది లబ్ధిపొందుతున్నారు. మొత్తం కార్డుల్లో ఇప్పటివరకు 44,45,337 కార్డులు ఈ పీడీఎస్ పోర్టర్‌లో నమోదయ్యాయి. మిగతా 40,96,876 కార్డుదారుల వివరాల అప్‌డేట్ చేయలేదు.



భూమి నుంచి ఉద్భవించిన స్వయంభూ రాజేశ్వరస్వామి దర్శనం చేసుకునేందుకు భక్తులు తపించిపోతారు. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా భావించిన భక్తులు.. కోర్కెలు తీరగానే కోడె మొక్కులు చెల్లిస్తారు. శ్రావణమాసం కావడంతో వేములవాడ తర్వాత ప్రసిద్ధి చెందిన పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. వారికి రాత్రి పూట స్వామి సన్నిధిలో నిద్రించడానికి వసతులు లేక వచ్చి దర్శనం చేసుకునే వెళ్లే భక్తులు ఎక్కువగా వస్తుంటారు. శ్రావణ మాసం ప్రతి రోజు స్వామి దర్శనం చేసుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి దర్శించుకుంటారు. ఏకవింశతి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..



- ఆధ్యాత్మక చింతనలో పొట్లపల్లి
- కాకతీయుల నాటి ఎత్తయిన శివలింగం
- భక్తుల కోర్కెలు తీర్చే స్వయంభూ రాజేశ్వరుడు
- రేణుక ఎల్లమ్మ నది ఒడ్డున శివక్షేత్రం
- స్వామి దర్శనం.. భక్తులకు బంగారం
- శివుడి దర్శనం కోసం పొరుగు రాష్ట్రాల భక్తుల రాక
- నది పొడవునా జన జాగరణం



పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి దేవాలయం

సెప్టెంబర్ 11 వరకు 'ఏకవింశతి' వార్షికోత్సవం

101 @ పొట్లపల్లి ఆలయాలు



కోడె మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

హుస్నాబాద్‌రూరల్:

హుస్నాబాద్ పట్టణానికి 3 కిలో మీటర్ల దూరంలో ఉండే పొట్లపల్లి ప్రజలు చుక్క పొద్దుకే సుప్రభాతాన్ని వింటూ నిద్రలేస్తారు. యువతీయువకులు శివక్షేత్రం, మల్లికార్జున స్వామి, సీతారామ ఆలయం, హనుమాన్ దేవాలయాలకు వెళ్లి దైవదర్శనం చేసుకుని దినచర్య ప్రారంభిస్తారు. గ్రామంలో జరిగే ఉత్సవాల్లో అందరూ పాల్గొని.. స్వామి వారి కృపకు పాత్రులవుతారు. ఇరవై ఏళ్ల కిందట భూమి నుంచి ఉద్భవించిన స్వయంభూ రాజేశ్వరస్వామి నిత్యం భక్తుల పూజలు అందుకుంటూ మరో వేములవాడ పుణ్యక్షేత్రాన్ని తలపించే దిశగా పొట్లపల్లి శివక్షేత్రం అభివృద్ధి చెందుతోంది. ప్రతి ఏటా మహాశివరాత్రి ఉత్సవాలకు పొట్లపల్లికి దాదాపు 2 లక్షల పైచిలుకు భక్తులు దైవదర్శనం చేసుకుంటారు. వేములవాడ తర్వాత పెద్దశివలింగం కావడంతో భక్తుల తాకిడి ప్రతి ఏటా పెరుగుతూనే ఉంది. పొట్లపల్లి గ్రామం నూటొక్క దేవాలయలకు నిలయం కావడంతో ఇక్కడి ప్రజలు ఆధ్యాత్మక చింతనలోనే గడుపుతారు. శివరాత్రికి నెలరోజుల ముందు నుంచే భక్తులు శివమాలను ధరించి దీక్షలో ఉండి శివ నామస్మరణ చేస్తారు. సిద్దిపేట వర్తక బృందం వారు నూతన ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావడం, హుస్నాబాద్ మండలం సిద్దిపేట జిల్లాలో కలవడం స్వామివారి కృపగా చెప్పుకోవచ్చు. సిద్దిపేటకు చెందిన మారంశెట్టి వెంకటేశం ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ఉండి గణపతి విగ్రహాన్ని అందించారు. కూర పండరి నంది విగ్రహాన్ని అందించారు. కొంరెల్లి లింగం అమ్మవారి విగ్రహాలను అందించి ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. ఏటా 12 లక్షల వరకు ఆదాయం వచ్చే పొట్లపల్లి దేవాలయానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. పొట్లపల్లిలో వెలిసిన శివలింగం నిత్య పూజలతో విలసిల్లుతోంది. కాకతీయుల కాలం నాటి శిల్పకళా వైభవాన్ని చాటుటూ భూమి నుంచి తనకు తానుగా బయటపడిన శివలింగాన్ని ప్రజల కష్టాలను తీర్చే దైవంగా భావించి ప్రజలు పూజిస్తున్నారు. భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో ఆలయ కమిటీ నూతన దేవాలయాన్ని నిర్మించి భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. కాగా ఇక్కడ ఆదివారం నుంచి ఏకవింశతి వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 11వ తేదీ వరకు కొనసాగుతాయి.



ఆలయం వార్షికోత్సవం సందర్భంగా కోలాట నృత్యాలు చేస్తున్న మహిళలు

ఇలా రావాలి..

సిద్దిపేట నుంచి హుస్నాబాద్‌కు బస్సు సౌకర్యం ఉంది. బస్సులు ఇతర వాహనాల్లో వచ్చే వారు పందిల్ల స్టేజీ వద్ద దిగి స్వయంభూ రాజేశ్వరస్వామి కమాన్ నుంచి మరో రెండు కిలో మీటర్లు ఆటోలో రావాల్సి ఉంటుంది. కరీంనగర్, హన్మకొండ నుంచి వచ్చే వారు హుస్నాబాద్‌కు బస్సులో వచ్చి అక్కడి నుంచి పొట్లపల్లి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఆర్టీసీ వాళ్లు ఏర్పాటు చేశారు. కోహెడ, బెజ్జంకి, శనిగరం ప్రాంతాల నుంచి వచ్చే వారు కోహెడ మీదుగా పొట్లపల్లికి చేరుకోవచ్చు.

శివలింగం బయల్పడిన విధం...

పవిత్ర శ్రావణ మాసంలో పొట్లపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి పోచయ్య తన ఇంటి పహారీ నిర్మాణం నిమిత్తం కందకం తవ్వుతుండగా.. అరగజం లోతున నల్లటి రాయి కన్పించింది. ఇది శివలింగమని గమనించిన పోచయ్య గ్రామ పెద్దలకు సమాచారం అందించారు. 1996 సెప్టెంబర్ 11న శ్రీధాత నామ సంవత్సర శ్రావణ బహుళ బుధవారం రోజు శివలింగం భక్తులకు దర్శనమిచ్చింది. అదే రోజు సాయంత్రం కుంభవృష్టితో వర్షం పడటంవల్ల వరుణదేవుడు భూమి నుంచి వచ్చిన శివుడికి జలాభిషేకం చేసినట్లు అయింది. అప్పటినుంచి భక్తుల పాలిట కొంగుబంగారమైంది.

శివలింగం ప్రత్యేకత ప్రతిష్ట..

హుస్నాబాద్ పట్టణంలోని సిద్దేశ్వరుని, వరంగల్ జిల్లా రామప్పగుడిలోని పానవట్టం వంటి చతుర్థస్రాకారపు నల్లరాతి పానవట్టంపై ఈ శివలింగం అమర్చబడి ఉంది. స్వామివారు మూడు మెట్లు ఉన్న పానవట్టంలపై ప్రతిష్ఠింపబడ్డాడు. స్వయంభూ రాజేశ్వరస్వామికి పొట్లపల్లి గ్రామంలోని మల్లికార్జునస్వామి గుడిలోని ఈశాన్యం భాగమున 14 అక్టోబర్ 1996న అష్టకాల నర్సింహశర్మ సలహా మేరకు జలప్రతిష్ఠ జరిగింది. స్వామి మహిమతో లక్షల రూపాయలు సమకూరినందున గ్రామ ప్రముఖులు, సిద్దిపేట వర్తక బృందం కలిసి ప్రత్యేక ఆలయం నిర్మించడానికి కమిటీని నియమించారు. గుడి నిర్మాణానికి పొట్లపల్లి గ్రామానికి ఉత్తరాన రేణుక ఎల్లమ్మ నది తీరాన మూడు ఎకరాల స్థలాన్ని సేకరించి నూతన దేవాలయాన్ని నిర్మించారు. 1997లో ఆలయ నిర్మాణానికి భూమి పూజ జరిగింది. కర్నాటక బసవకళ్యాణం పీఠాధీశ్వరులు పరమహంస పరివ్రాజాకాచార్యులు కోటి లింగేశ్వరదేవస్థానం వ్యవస్థాపకులు మదనానంద సరస్వతీస్వామి వారు 1997 ఫిబ్రవరి 17న ఆలయానికి శంకుస్థాపన చేశారు. గుడినిర్మాణం మద్రాసు శిల్పులతో జరిగింది. ఆలయ ముఖద్వారం తమిళనాడు శిల్పులతో నిర్మాణం జరుగుతోంది. ప్రతి సంవత్సరం శివరాత్రి పండగ నాడు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. కార్యక్రమాలు గణపతి పూజ తో మొదలై రుద్రాభిషేకం, లింగోద్భవం పుణ్య కాలంలో విశేషమైన పూజలను అర్చకులు నిర్వహిస్తారు.

అభివృద్ధికి నిధులు వెచ్చించాలి..



వేములవాడ తర్వాత పెద్ద శివక్షేత్రం పొట్లపల్లి స్వయం భూ రాజేశ్వరస్వామియే. భక్తులు, దాతల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతోంది. రూ.కోటి పైచిలుకు నిధుల వ్యయంతోని ఆలయం రాజగోపురాన్ని తమిళనాడుకు చెందిన శిల్పులతో నిర్మిస్తున్నాం. ప్రతి ఏటా వచ్చే ఆదాయాన్ని అభివృద్ధికి ఖర్చు చేస్తున్నాం. ప్రభుత్వం నిధులు ఇస్తే మరింత అభివృద్ధి చెందుతుంది.

– చెన్నారెడ్డి, కోశాధికారి


ప్రజలకు చేరువలో స్వామి దర్శనం..



స్వామి వారి దర్శనం ప్రజలకు చేరువలో ఉండాలని శివలింగానికి ఆలయ నిర్మాణానికి కృషి చేశాం. నేనే నంది విగ్రహం అందించి ఆలయ అభివృద్ధికి సహకరించా. నేడు భక్తులకు స్వామి వారికి సేవలు చేసే భాగ్యాన్ని ఈ ప్రాంత ప్రజలకు కల్పించాం. ప్రతి ఏటా వార్షికోత్సవానికి వచ్చి దర్శనం చేసుకుని వెళుతా. శివరాత్రి పర్వదినం కూడా దైవదర్శనం చేసుకుంటాం.

– కూర పండరి, సిద్దిపేట

భక్తులకు ధర్మగుండం నిర్మించాలి..



సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల ప్రజాప్రతినిధుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతోంది. గాలిగోపురం పూర్తి చేయడం, భక్తులకు ధర్మగుండం, ధర్మసత్రాలను నిర్మించితే భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉంది. కరీంనగర్, సిద్దిపేట జిల్లాల ముఖ్యులు రాజేశ్వస్వామి దర్శనం చేసుకొనే భాగ్యం కలుగనుంది.

– వాసుదేవశర్మ, అర్చకుడు

ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేయాలి..

1996లో కుమ్మరి పోచయ్య ఇంటి నిర్మాణం చేస్తుండగా.. పహరీ పునాదిలో శివలింగం బయల్పడింది. అప్పటినుంచి శాలివాహన భక్త సమాజం ఆధ్వర్యంలోనే ప్రచారం నిర్వహించడం, నిత్యపూజలు చేస్తున్నాం. ప్రభుత్వం గుర్తించి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాం.



– మోహన్, శాలివాహన భక్త సమాజం

పిన్నీసు నుంచి ధాన్యం వరకు
ఎండిన చేపల నుంచి మేకల వరకు
దొరకని వస్తువంటూ లేని అంగడి
రూ.కోటికిపైగా జరుగుతున్న వ్యాపారం
వారం వారం అన్నం పెట్టే అంగడి

పేదోడికి సూపర్ మార్కెట్



నారాయణఖేడ్ పట్టణంలో సంత

నారాయణఖేడ్:

అదో పేదోడికి సూపర్ మార్కెట్.. వారం వారం జరిగే సంత. చిన్న పిన్నీసు, గుండు సూది మొదలుకొని భారీ వస్తువుల వరకు క్రయ, విక్రయాలు జరుగుతాయి. సంతలో దొరకని వస్తువంటూ ఏదీ ఉండదు. ఏ వస్తువు కొనుగోలు చేసేందుకైనా సంతకు రావాల్సిందే. చివరకు రైతుకు అవసరమయ్యే వ్యవసాయ సామగ్రి సైతం సంతలోనే లభిస్తుంది. వారం వారం జరిగే సంతకు వేలాది మంది జనాలు తరలివస్తారు. జిల్లాలోనే నారాయణఖేడ్ పట్టణంలో ప్రతీ మంగళవారం జరిగే సంత అతి భారీ సంత. ఈ సంతలో లభించని వస్తువంటూ ఏదీ ఉండదు. జనం అవసరాలకు కావాల్సిన ఏ వస్తువైనా కనీసం ఒక్కటైనా ఈ సంతలో లభిస్తుంది. జనం అవసరాలు తీర్చడమే కాకుండా చిరువ్యాపారులు, కులవృత్తుల వారిని ఇంకా బతుకు బండి నడిపేందుకు మార్గంగా నిలిచింది. అన్ని కులవృత్తుల వారు తమ వృత్తులను ఇక్కడ విక్రయించుకోవచ్చు. కూరగాయలు మొదలుకొని ధాన్యం వరకు దొరకనిదంటూ ఏదీ ఉండదు. నియోజకవర్గంలోని కల్హేర్, కంగ్టి, మనూరు, సిర్గాపూర్, నాగల్‌గిద్ద, నారాయణఖేడ్ మండలంలోని గ్రామాలతోపాటు, పెద్దశంకరంపేట, అల్లాదుర్గం, రేగోడ్, వట్‌పల్లి తదితర మండలాల నుంచి సైతం ప్రజలు కొనుగోళ్లకు, వ్యాపారులు విక్రయాల కోసం తరలివస్తుంటారు పట్టణంలోని రాజీవ్ చౌక్ మొదలుకొని శివరావుషెట్కార్ చౌక్, పోలీస్‌స్టేషన్ ఆవరణ, వెంకటేశ్వర థియేటర్ రోడ్, శివాజీచౌక్, కరస్‌గుత్తి రోడ్డు వరకు సుమారు 2 కిలోమీటర్లకుపైగా సంత సాగుతుంది.

చార్జీలు లేని సంత..

వ్యాపారులు, రైతులు, కులవృత్తుల వారు ఎలాంటి పెట్టుబడి, చార్జీలు లేకుండానే సంతలో క్రయ, విక్రయాలు చేసుకోవచ్చు. గ్రామ పంచాయతీకి తైబజార్ చార్జీ తప్ప ఎవ్వరికీ ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.

అన్ని వస్తువులకు నిలయం..

మంగళవారం జరిగే ఈ సంతలో అన్ని వస్తువులకు నిలయమే. కూరగాయలు, ఆకుకూరలు, పప్పులతోపాటు జనానికి నిత్యం కుటుంబ అవసరాలకు అవసరమయ్యే ప్రతీ సామగ్రి ఇక్కడ లభిస్తుంది.

మేకలు, పశువుల భారీ అంగడి..

మేకలు, గొర్రెలు, పశువులకు ఇది భారీ అంగడి. జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో మాసం విక్రయాలకు మేకలు, గొర్రెలు ఇక్కడి నుంచే తరలిస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి కాపర్లు, రైతులు వాటిని తెచ్చి విక్రయిస్తారు. సిద్దిపేట, సంగారెడ్డి, జోగిపేట, హైదరాబాద్, నిజామాబాద్, బోధన్, పిట్లం, నిజాంసాగర్, ఎల్లారెడ్డి, కర్ణాటకలోని లాతూర్, మహారాష్ట్రలోని దెగ్లూర్, నాందెడ్ తదితర ప్రాంతాల నుంచి జీవాల కొనుగోళ్లకు తరలివస్తారు. వీటితోపాటు పశువుల విక్రయాలు సైతం సాగుతాయి. మేకలు, గొర్రెలు, పశువులకు వేర్వేరు చోట్ల అంగడిని ఏర్పాటు చేస్తారు. గ్రామ పొలిమేరలో ఈ సంత జరుగుతుంటుంది.

ఉదయం నుంచి రాత్రి వరకు..

ఉదయం 8 గంటల నుంచి ఈ సంత ప్రారభం అవుతుంది. రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుంది. ఉదయం 11 నుంచి సాయంత్రం 6 వరకు భారీ సంత సాగుతుంటుంది. మధ్యాహ్నం వ్యాపారం అధికంగా ఉంటుంది. సంత రోజు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన జనాలు కొనుగోళ్లు సాగిస్తారు.

సంతరోజు కూలీకి సెలవు..

సంతరోజు కూలీపనులు చేసేవారు కూలీ పనులకు వెళ్లరు. ఆ రోజు సెలవులో ఉంటారు. వారం రోజులపాటు కూలీ పనులు చేసిన వారు మంగళవారం కూలీ డబ్బులు తీసుకొని అంగడికి వచ్చి వారం రోజులకవసరమయ్యే కూరగాయలను కొనుగోలు చేసుకుని వెళ్తారు.

రూ.కోటి వరకు వ్యాపారం..

ఖేడ్‌లో మంగళవారం జరిగే అంగడిలో సుమారు రూ.కోటి వరకు వ్యాపారం సాగుతుందంటే అతిశయోక్తి కాదు. నియోజకవర్గంతోపాటు, అందోల్, మెదక్ నియోజకవర్గాల్లోని మండలాలు, కామారెడ్డి జిల్లాలోని మండలాల ప్రజలు సైతం క్రయ, విక్రయాలకు వస్తారు. సంతరోజు 25 వేల నుంచి మొదలుకుంటే 40 వేలకు పైగా జనాభా వస్తారు. ఇలా అంగడి నాడు ఏ వస్తువునైనా విక్రయించుకొనే అవకాశం లభిస్తుంది. కాగా 2017–18వ సంవత్సరానికి సంబంధించి తైబజార్ కింద రూ.18లక్షలు, మేకలబజార్‌కు రూ.5.50 లక్షలు, ఎడ్లబజార్‌కు రూ.4లక్షలు, మేకల వధశాలకు రూ.60 వేలు, పశువధశాలకు రూ.60 వేలు వసూలు అయ్యాయి.




పోపు సామగ్రి, అప్పడాల విక్రయాలు



వస్త్రాలు విక్రయిస్తూ..

జ్యువెల్లరీ అమ్ముతా..



పిన్నీసులు మొదలుకొని జ్యువెల్లరీ వస్తువులన్నింటినీ విక్రయిస్తా. పెద్ద అంగడి నారాయణఖేడ్‌దే. నారాయణఖేడ్, పెద్దశంకరంపేట, కంగ్టి, వట్‌పల్లి, అల్లాదుర్గం, సిర్గాపూర్ అంగళ్లకు కూడా వెళ్తా. అంగడిలో 2 నుంచి 3 వేల వరకు గిరాకీ అవుతుంది.

– సయ్యద్ మైతాబ్, నారాయణఖేడ్

20 ఏళ్లుగా వ్యాపారం చేస్తున్నా..



నా చిన్నతనం నుంచి వ్యాపారం చేస్తున్నా. కంది, పెసర, మినుము, ఎర్రపప్పు, నువ్వులు, అవుశలు, పల్లీలు, గడ్డినువ్వులు, ఆవాలు, బెబ్బర్లు ఇలా పప్పు ధాన్యాలన్నింటినీ విక్రయిస్తాను. రైతుల వద్ద కొనుగోలు చేసి అమ్మకాలు చేస్తాను. సంతలో 2 వేల నుంచి 5 వేల వరకు గిరాకీ చేస్తుంటా. అంగడిపైనే జీవనం.

– స్వామి, డోవూర్

రైతు సామగ్రి అమ్ముతున్నా..



రైతులకు అవసరమైన సామగ్రికి అమ్ముతుంటా. కొడవలి, కల్వార్, గొడ్డలి తదితర ఇనుప వస్తువులను అమ్ముతుంటా. ప్రతీ మంగళవారం సంతలో అమ్ముతా. వారం వారం రూ.1000 వరకు గిరాకీ అవుతుంది. మిగతా రోజులు ఖేడ్ కంగ్టి రోడ్‌లో అమ్మకాలు చేస్తా. – అంబదాస్, నారాయణఖేడ్

అద్దాలు విక్రయిస్తా..



గిరిజనులు ధరించే సంప్రదాయ అద్దాలు, దారాలు, లేపా, పూసలు, బొక్కగాజులు ఇలా గిరిజనుల వస్త్రాలకు అవసరమయ్యే అలంకరణ సామగ్రిని అమ్ముతా. పెళ్లిళ్ల సీజన్‌లో గిరాకీ అధికంగా ఉంటుంది. వీటిని హైదరాబాద్ నుంచి తెచ్చి అమ్ముతా. నా భర్త గోపాల్ మెకానిక్ పని చేస్తాడు. నలుగురు పిల్లలు. నారాయణఖేడ్, పెద్దశంకరంపేట అంగడికి వెళ్తా. – అన్నిబాయి, అబ్బెంద కిందితండా

సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యం

- రాష్ట్ర సాక్షరభారత్ పరిశీలకులు, జిల్లా ఎన్ఐఓఎస్ పరీక్ష ప్రోగ్రామ్ అధికారి విజయలక్ష్మి
- ఎన్ఐఓఎస్ పరీక్ష కేంద్రాల పరిశీలన



నర్సాపూర్‌లో ఎన్ఐఓఎస్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న విజయలక్ష్మి

నర్సాపూర్‌రూరల్: సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే సాక్షరభారత్ లక్ష్యమని రాష్ట్ర సాక్షర భారత్ పరిశీలకులు, జిల్లా ఎన్ఐఓఎస్ పరీక్ష ప్రోగ్రామ్ అధికారి విజయలక్ష్మి అన్నారు. ఆదివారం నర్సాపూర్, కాగజ్ మద్దూర్, చిన్నచింతకుంట, పెద్దచింత కుంట గ్రామాల్లోని సాక్షరభారత్ కేంద్రాల్లో జరిగిన ఎన్ఐఓఎస్ పరీక్షలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం 1.20 లక్షల మంది అభ్యాసకులు ఎన్ఐఓఎస్ పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 3,200 మంది పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. నర్సాపూర్ మండలంలో 190 మంది పరీక్షలు రాసినట్లు చెప్పారు. పరీక్షలు రాసిన వారి నుంచి ఏ, బీ, సీ గ్రేడ్‌లలో ఉత్తీర్ణులను గుర్తిస్తామన్నారు. ఏ, బీ గ్రేడ్‌లలో ఉన్నవారు ఉత్తీర్ణత సాధించినట్టు అన్నారు. సీ గ్రేడ్‌లో ఉన్న వారికి ఆరు నెల తరువాత పరీక్ష రాయిస్తామన్నారు.

సాక్షరభారత్ కేంద్రాల్లో అక్షరాలు నేర్చుకున్న అభ్యాసకులకు ప్రతి ఆరు నెలలకోసారి ఎన్ఐఓఎస్ పరీక్షలు నిర్వహించి ఏ, బీ గ్రేడ్‌లలో నిలిచిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. రాష్ట్ర వయోజన విద్యాకేంద్రం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సాక్షరభారత్ కేంద్రాల్లో ఇప్పటికే చాలామంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దారని చెప్పారు. ఇంకా 35 శాతం నిరక్షరాస్యులున్నారని అన్నారు. కార్యక్రమంలో సాక్షరభారత్ ఎపీఓలు గోవిందరావు, ఉమ, మండల కోఆర్డినేటర్ సుధీర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ వార్షికోత్సవాలు



ముత్యాలమ్మకు బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ముట్రాజ్‌పల్లిలో ముత్యాలమ్మ ఆలయం 5వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం భక్తులు అమ్మవారికి బోనాలు ఊరేగించి సమర్పించారు. గ్రామ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో చలువ పందిరిని(చేపలుపట్టే వల) ఊరేగించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్మాత, నిర్వాహకులు, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, అంజలి దంపతుల ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. ఎంపీటీసీ పోరం మండల అధ్యక్షుడు శంకర్‌గౌడ్, సర్పంచ్ సోములనాయక్, కోఆప్షన్ సభ్యుడు రహీం, నాయకులు మధుసూదన్‌గౌడ్, సంజీవ్, వితనర్సింలు, వెంకటేశం, లింగం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

12న జిల్లాస్థాయి సైన్స్ సెమినార్

డీఈఓ సరోజినీదేవి

మెదక్‌జోన్: సెప్టెంబర్ 12న జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి సరోజినీదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఆదివారం పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల పాఠశాలల యాజమాన్య కమిటీలు 8, 9, 10వ తరగతులకు చెందిన విద్యార్థులకు పాఠశాలస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించాలన్నారు. ప్రథమస్థానం పొందిన విద్యార్థులను ఈ నెల 30న నిర్వహించే మండలస్థాయి సెమినార్‌కు పంపాలన్నారు. మండలస్థాయిలో మొదటిస్థానం పొందిన విద్యార్థులను సెప్టెంబర్ 12న జిల్లాస్థాయిలో నిర్వహించే సెమినార్‌కు పంపాలన్నారు. 'స్వచ్ఛ భారత్‌లో సైన్స్ మరియు టెక్నాలజీ పాత్ర, అవకాశాలు-సవాళ్లు' అనే అంశంపై సెమినార్ నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాస్థాయి సెమినార్ సెప్టెంబర్ 12న మెదక్‌జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను హైదరాబాద్‌లో ఎస్‌సీఈఆర్‌టీ వారు నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు.

ఫలాంబరిగా దుర్గామాత



అమ్మవారికి బోనాలు తీసుకొస్తున్న భక్తులు

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట మండలం ఏడుపాయల దుర్గామాత ఆదివారం భక్తులకు ఫలాంబరిగా దర్శనమిచ్చారు. శ్రావణమాసం ఆఖరి ఆదివారం కావడంతో అమ్మవారిని పలురకాల పండ్లతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు మంజీర పాయల్లో స్నానాలు చేశారు. బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు. కొందరు భక్తులు బోనాలు, మరికొందరు ఒడిబియ్యం, తలనీలాలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

కిలిమంజారో పర్వతారోహకుడికి ఘనస్వాగతం



బస్వరాజ్‌ను సన్మానించిన నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): దక్షిణ ఆఫ్రికాలోని అత్యంత ఎత్తుప్రదేశమైన కిలిమంజారో పర్వతం అధిరోహించి స్వగ్రామానికి చేరుకున్న మండలంలోని టి.మాందాపూర్ నివాసి బస్వరాజ్‌కు చిన్నశంకరంపేట మండల కేంద్రంలో ఆదివారం ఘనస్వాగతం లభించింది. స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా కిలిమంజారో పర్వతం అధిరోహించిన బస్వరాజ్ అక్కడ భారత జాతీయ పతాకంతో పాటు తెలంగాణ సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని ప్రదర్శించారు. తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ చేరుకున్న ఆయన నేరుగా చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు వచ్చారు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. టీఆర్ఎస్ నాయకులు, మందాపూర్ గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, టి.మాందాపూర్ సర్పంచ్ సిద్దాగౌడ్ బస్వరాజ్‌ను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఎస్ఐ ప్రకాష్‌గౌడ్ బస్వరాజ్‌ను అభినందించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు పడాల సిద్దిరాములు, కోడూరి రమేష్‌గౌడ్, లక్ష్మాగౌడ్, లింగంగౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ ఉద్యోగుల హక్కు

- 1న పెన్షన్ విద్రోహదినం
- ఉపాధ్యాయ సంఘాల నాయకులు



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

మెదక్‌జోన్: ఉపాధ్యాయ, ఉద్యోగులకు పెన్షన్ భిక్ష కాదు... హక్కు అని టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్ సంఘాల నాయకులు వి.సంగయ్య, శ్రీనివాస్‌రావు, పద్మారావు, రాంకిషన్, యాదగిరి, రమేష్, నసీర్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 1న కలెక్టరేట్ల ఎదుట నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ ఆ రోజు రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయకపోతే 2019 ఎన్నికల్లో ప్రభావవర్గంగా పనిచేస్తామని హెచ్చరించారు. సెప్టెంబర్ 1న సామూహికంగా సెలవు పెట్టి కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మెదక్, హవేళిఘనాపూర్, పాపన్నపేట, కొల్చారం, చిన్నశంకరంపేట, రేగోడ్ మండలాల బాధ్యులు ప్రవీన్, ఎల్.కిషన్, గోపాల్, కొమ్ముశ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, బాగన్న, శేషాద్రి, అజయ్, గణేష్, శేఖర్, పోచయ్య, భీమ్లా తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



టేక్మాల్‌లో కలిసిన 1979-80 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

టేక్మాల్(మెదక్): ఆప్యాయంగా పలకరింపులు... ఆలింగనాలు... కడుపుబ్బ నవ్వించే చిన్న నాటి కృత్యాలు... చిన్నతనంలో చదివిన దేవాలయంలో ఏకమయ్యారు. టేక్మాల్ ఉన్నత పాఠశాలలో 1979–80 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలిశారు. అప్పటి గుర్తులను నెమరువేసుకున్నారు. మనసారా నవ్వుకున్నారు. ఒకరికొకరు బాగోగులు తెలుసుకుంటూ సహపంక్తి భోజనాలు చేశారు. రోజంతా సంతోషంగా గడిపారు. చదువుకున్న పాఠశాలకు తమవంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో ట్రేగాడ్స్, కుర్చీలు తదితర ఫర్నిచర్, కొంత నగదు అందించారు. గుర్తింపుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఉపాధ్యాయులను సన్మానించారు. దుర్గయ్య, మాధవాచారి, రుద్రప్ప, అడివప్ప, దేవేందర్, వినోద, గౌరమ్మ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా శివపార్వతుల కల్యాణం

- ధనూర కాశీవిశ్వేశ్వరాలయంలో పూజలు



కాశీవిశ్వేశ్వరుడు

టేక్మాల్(మెదక్): శ్రావణమాసంలో భాగంగా మండలంలోని ధనూర కాశీవిశ్వేశ్వరాలయంలో ఆదివారం శివపార్వతుల కల్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. సర్పంచ్ వసంత యాదగిరి, భక్తులు స్వామివారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయ పూజారి ఆంజనేయ స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మూడు రోజులుగా అఖండ నామస్మరణ భజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు దాతల సహకారంతో మహా అన్నదానం ఏర్పాటు చేశారు.

ఎరుకల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి


మాట్లాడుతున్న వనం రమేశ్

దుబ్బాక: ఆర్థిక, రాజకీయ, సామాజికంగా వెనుకబడి ఉన్న ఎరుకల (ఎస్టీ) ఆర్థికాభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఎరుకల సంఘం రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వనం రమేశ్ అన్నారు. మండల ఎరుకల సంఘం కార్యకర్తల సమావేశం ఆదివారం దుబ్బాకలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 80 శాతం సబ్సిడీపై తెల్లపందులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగానే పందుల రక్షణ కోసం పందుల షెడ్లను ఈజీఎస్ పథకం కింద నిర్మిస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికో తెల్లపందుల సహకార సొసైటీల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎరుకల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నిమ్మ శ్రీనివాస్, సంఘం నాయకులు నిమ్మ నర్సింలు, వనం అశోక్, కుర్ర కనకరాజు, వనం రాజయ్య, నిమ్మ యాదగిరి, లచ్చపేట శ్రీనివాస్, వనం కనకయ్య, తిమ్మాపూర్ ముత్తయ్య, మహిళా సంఘం నాయకురాలు వనం నీరజ, బండి యాదమ్మ, వనం పోచవ్వ, కుర్ర సత్తవ్వ, కనకవ్వ, వెంకటవ్వ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న సర్కార్

పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను



నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

సిద్దిపేటఅర్బన్: రాష్ట్రం ప్రభుత్వం విద్యావ్యవస్థ నిర్లక్ష్యం చేస్తోందని ప్రొగ్రెసివ్ డెమాక్రటిక్ స్టూడెంట్ యూనియన్ (పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీను ఆరోపించారు. ఇందుకోసం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద వారు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ.. హాస్టళ్లను ఎత్తివేసే ఆలోచనను మాని విద్యారంగాన్ని ప్రక్షాళన చేయాలన్నారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అంతకుముందు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్, విద్యార్థి నాయకులు అశోక్, పవన్, హరీశ్, మధు, కిరణ్, కిశోర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి

సిద్దిపేటఅర్బన్: ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు స్వామినాథన్ కమిటీ అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు రావడం సంతోషకరమని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు మారెడ్డి రాంలింగారెడ్డి అన్నారు. రైతు బజార్‌లో రైతులతో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులతో ప్రత్యక్ష సంబంధాలను కలిగి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించే రైతు బిడ్డ తెలంగాణకు సీఎం కావడం ఇక్కడి రైతుల అదృష్టంగా చెప్పారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి రైతును రాజును చేయలన్న సీఎం కల త్వరలో నెరవేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, సహాయ కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేశం, ప్రచార కార్యదర్శి లస్మయ్య, మండల అధ్యక్షుడు గూడ రాజిరెడ్డి పాల్గొన్నారు.

గిరిజన తండాలను పంచాయతీలుగా గుర్తించాలి

అక్కన్నపేట(హుస్నాబాద్): గిరిజన తండాలను అధికారంలో రాగానే గ్రామ పంచాయతీలుగా గుర్తిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని లంబాడ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుగులోతు రాజునాయక్ ఆరోపించారు. ఇక్కడ ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా గిరిజనులను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని, ఎన్నికల సమయంలో మాత్రం గిరిజన తండాలు గుర్తుకొస్తాయని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం గిరిజన తండాలను తక్షణమే గ్రామ పంచాయతీలు గుర్తించాలని, లేకుంటే అందరిరీ ఏకతాటిపై తీసుకొచ్చి సర్కార్‌పై సమరశంఖం మోగిస్తామని హెచ్చరించారు.

‘పోస్ట్‌బాక్స్’కు మూత

- సమ్మె బాటలో తపాలా ఉద్యోగులు
- తెరుచుకోని పోస్టాఫీసులు..
- ఇబ్బందులు పడుతున్న జనం
- కేంద్రం దిగిరాకుంటే ఉద్యమం ఉధృతం
- పట్టువదలని గ్రామీణ డాక్ సేవక్స్


సమ్మె చేస్తున్న జీడీఎస్ తపాలా ఉద్యోగులు

మిరుదొడ్డి(దుబ్బాక): గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న తపాలా ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో పోస్టాఫీసులు తెరుచుకోవడం లేదు. దేశవ్యాప్తంగా తపాలా శాఖలో పనిచేసే జీడీఎస్ (గ్రామీణ డాక్ సేవక్స్)లకు పనికి తగిన వేతనం, సమయపాలన, సర్వెంట్ హోదాతోపాటు ఏడో ఆర్థిక వేతన సంఘం సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు. తపాలా ఉద్యోగుల ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో అయ్యే ఉత్తరాల బట్వాడా ఆగిపోయింది. వీటిలో ప్రధానంగా టెలిఫోన్ బిల్లులు, పార్సిళ్లు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు బల్క్ ఉత్తరాలు, నిరుద్యోగులకు కాల్‌లెటర్లు, ఉద్యోగ నియామకాల సమాచారం, ఉద్యోగులకు రాత పరీక్షలకు సంబంధించిన ఉత్తరాలు, ప్రత్యుత్తరాలు ఆగిపోయాయి. సమ్మె కారణంగా బట్వాడా పూర్తిగా ఆగిపోవడంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. దీంతోపాటు, పోస్టాఫీసుల్లో జరిగే ఆర్డీ (రికరింగ్ డిపాజిట్), ఎస్బీ (సేవింగ్ బ్యాంక్), గ్రామీణ తపాలా జీవిత బీమా, సుకన్య సమృద్ధి అకౌంట్, రెవెన్యూ, పోస్టల్ స్టాంపుల వంటి లావాదేవీలే పూర్తిగా స్తంభించిపోయాయి. సర్వెంట్ హోదాతోపాటు, ఏడో వేతన సంఘం సిఫారసులను జీడీఎస్ సిబ్బందికి వర్తింప జేయాలనే డిమాంగ్‌తో ఉమ్మడి జిల్లాలోని సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి పోస్టల్ డివిజన్‌లో పనిచేస్తున్న జీడీఎస్ బీపీఎంలు (గ్రామీణ డాక్ సేవక్ బ్రాంచిపోస్టు మాస్టర్లు) జీడీఎస్ డీఏ (గ్రామీణ డాక్ సేవక్ డెలివరీ ఏజెంటు), జీడీఎస్ ఎంసీ (గ్రామీణ డాక్ సేవక్ మెయిల్ క్యారియర్)లు పూర్తిగా విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొంటున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నారు. తపాలా ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలావరకు ఆసరా పింఛన్లు పోస్టాఫీసుల ద్వారానే చెల్లిస్తుండగా.. సమ్మెతో ఆయా పోస్టాఫీసులు తెరుచుకోవడం లేదు. దీంతో ఆసరా పింఛన్‌దారులైన వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా మరి కొన్ని గ్రామీణ తపాలా కార్యాలయాల్లో ఉపాధి హామీ కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉండగా.. సమ్మె ప్రభావం పడుతోందని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మెబాట పట్టిన జీడీఎస్‌ల సమస్య పరిష్కారం కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉండడంతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసే దిశలో తపాలా ఉద్యోగులు పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది.

బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విక్రమ్‌గౌడ్

గజ్వేల్‌రూరల్: బీసీల సంక్షేమాన్ని రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్ ఆరోపించారు. గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ అతిథిగృహంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీసీలకు చట్టసభలో రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమం చేపట్టగా.. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ.. ప్రధాని వద్దకు తీసుకువెళ్లలేదన్నారు. విద్యార్థులకు బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. బీసీ గురుకులాను 270కి పెంచాలని కోరారు. సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు రజనీకాంత్, రాపోలు రమేష్, సురేష్, నరేష్‌గౌడ్, సుధాకర్, సాయి, సంజయ్, భాను, నరేష్ ఉన్నారు.

కొనసాగుతున్న వేములఘాట్ దీక్షలు



దీక్షల్లో కూర్చున్న వేములఘాట్ గ్రామస్తులు

తొగుట(దుబ్బాక): కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి గ్రామాలను ముంపు బారి నుంచి కాపాడాలని వేములఘాట్ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు నేటికి 442 రోజుకు చేరాయి. ఆదివారం నాటి దీక్షల్లో టి.తిరుపతి, గాండ్ల శ్రీకాంత్, పి.వెంకటేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. 14 గ్రామాలు ముంపుకు గురైతే ప్రజలు ఎక్కడ బతకాలని వారు ప్రశ్నించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన 1.5 టీఎంసీ సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మించి, కాల్వల ద్వారా సాగు నీరు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వర్గీకరణపై కాలయాపన తగదు


సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

చిన్నకోడూరు(సిద్దిపేట): ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ సేరుతో కాలయాపన చేయడం తగదని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు సుంచు రమేశ్ ఆరోపించారు. చిన్నకోడూరులో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉషామెహ్రా కమిషన్ ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేపట్టవచ్చన్నారు. మాదిగల ధర్మయుద్ధ సభలో బీజేపీ సీనియర్ నేత వెంకయ్యనాయుడు వర్గీకరణ అంశం దేశవ్యాప్త సమస్య కాదని చెప్పారని, వర్గీకరణ చేసుకునే అధికారాన్ని రాష్ట్రాలకు కల్పించేలా 341 ఆర్టికల్‌ను సవరణ చేయాలన్నారు. వర్గీకరణ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. సమావేశంలో నాయకులు మంకాలి ఎల్లయ్య, లక్ష్మీనర్సయ్య, చంద్రం, రాజు ఉన్నారు.

ఉద్యోగాల భర్తీ ప్రక్రియ సక్రమంగా చేపట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఉమేష్‌యాదవ్

సిద్దిపేటఅర్బన్: సీఎం కేసీఆర్ ప్రకటించిన లక్షలాది ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు న్యాయపరమైన చిక్కులు లేకుండా చూసుకుని నోటిఫికేషన్లు జారీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్‌యాదవ్ అన్నారు. స్థానిక కార్యాలయంలో సంఘం ముఖ్య నాయకుల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగాల భర్తీపై ఉన్నతస్థాయిలో సమగ్రంగా చర్చించి చిక్కులు రాకుండా నోటిఫికేషన్లు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం సిద్దిపేట, కొండపాక మండలాల అధ్యక్షుడు కొమ్ము రాజు, స్వామి యాదవ్, నాయకులు కుమార్, రాజశేఖర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

లోహిత్‌సాయి ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

ఏడు కిలోల కణితి తొలగింపు

సిద్దిపేట పట్టణంలోని లోహిత్‌సాయి ఆస్పత్రిలో అరుదైన వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ఓ మహిళ కడుపులోంచి 7 కిలోల కణితిని శస్త్రచికిత్స ద్వారా తొలగించారు. తొగుట మండలం జప్తిలింగారెడ్డిపల్లికి చెందిన ఓ మహిళకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు కడుపులో కణితి ఉన్నట్లు గుర్తించారు. సదరు మహిళకు ఆదివారం ఆపరేషన్ చేసి 7 కిలోల కణితిని తీశారు. ఆపరేషన్ చేసిన వైద్యుడు డాక్టర్ ఏ.భాస్కర్ మాట్లాడుతూ.. కొన్ని సందర్భాల్లో మహిళల కడుపుల్లో కణతులు ఏర్పడుతుంటాయని, దీన్ని మెడికల్ టర్మినాలజీలో ఇడియోపథిక్ అంటారన్నారు. – సిద్దిపేటఅర్బన్



మన సిద్దిపేట

సాక్షి సిద్దిపేట

సోమవారం | ఆగస్టు | 21 | 2017

వెండితెర



సిద్దిపేటలో..

నేనే రాజు.. నేనే మంత్రి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

జయ జానకీనాయక
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

లై
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

ఫిదా
సీతారామాంజనేయ

కూరగాయల ధరలు

సిద్దిపేట రైతు బజారులో కిలోకు..

టమాట	40
వంకాయ	25
నల్ల వంకాయ	18
బెండకాయ	26
పచ్చిమిర్చి	40
దొడ్డు మిరి	48
కాకరకాయ	35
బీరకాయ	38
క్యాబేజీ	18
క్యారెట్	30
దొండకాయ	08
బీర్నిస్	38
అలుగడ్డ	18
ఉల్లిగడ్డ	15
ఎర్ర ఉల్లిగడ్డ	12
చిక్కుడు	20
గోరు చిక్కుడు	40
పాపడ చిక్కుడు	30
చామగడ్డ	30
బుడమకాయ	08
దోస	18
కీరదోస	15
బీట్‌రూట్	24
అల్లం	45
ఎల్లిగడ్డ	55
చితపండు	120
క్యాప్సికం	44
పల్లికాయ	36
ములకాయలు	35

‘కాంగ్రెస్‌వి స్వార్థ రాజకీయాలు’

సిద్దిపేటరూరల్: కాంగ్రెస్ నేతలు దీక్షల పేరిట స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని సిద్దిపేట ఆత్మ కమిటీ డైరెక్టర్ కనకమల్లయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాల విషయంలో కాంగ్రెస్ నేతలు దీక్షలు చేయడం సిగ్గుచేటన్నారు. సంగారెడ్డికి కేటాయించిన మెడికల్ కళాశాలను సిద్దిపేటకు తరలించారని జగ్గారెడ్డి, కరీంనగర్‌కు మంజూరైన కళాశాలను సిద్దిపేట తరలించారని పొన్నం ప్రభాకర్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ప్రతిపక్షాలకు తగదన్నారు. తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టుల నిర్మాణం తలపడితే అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు.



గర్జించిన మృగరాజులు

సిద్దిపేటజోన్: రోడ్డుపై మృగరాజులు ఇలా ఫోజిచ్చాయేంటని అవాక్కయ్యారా.. అదేం లేదు లెండి.. ఆదివారం సిద్దిపేటలోని ఎంపీడీఓ చౌరస్తాలో నాలుగు మృగరాజుల ప్రతిమలను రోడ్డు పక్కన పెట్టారు. గణేశుడి భారీ ప్రతిమను హైదరాబాద్ నుంచి తరలించి వాహనం నుంచి సింహాల ప్రతిమలను రోడ్డుపై పెట్టిన సమయంలో ‘సాక్షి’ క్లిక్ మనిపించింది.

‘బాల వికాస’ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు

సిద్దిపేటరూరల్:

మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో బాలవికాస స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం లక్ష్మీనరసింహ, లూసిడ్ ఆస్పత్రులు సంయుక్తంగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ ఫణీందర్‌రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంతకుముందు వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఎల్లవ్వ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, సంస్థ కో–ఆర్డినేటర్ శంకర్, డీఏలు రాజు, శ్రావణ్ పాల్గొన్నారు.




సిద్దిపేట రూరల్: లక్ష్మీదేవిపల్లిలో వైద్యశిబిరం

గాగిళ్లాపూర్‌లో...

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గాగిళ్లాపూర్‌లో ఆదివారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 140మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఐమిత్ర బృందం సభ్యులు రాజు, సంపత్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాచం శ్రీనివాస్, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, వైద్యాధికారి జగన్, ప్రశాంత్, ఇన్‌చార్జి రాజమౌళి, రమేశ్, లక్ష్మన్, డీఏ ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

కొమురవెల్లి(సిద్దిపేట): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కొమురవెల్లిలోని కార్యాలయంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ అడుగుజాడల్లో నడవాలని నాయకులు పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలకు ఓటు హక్కుతో పాటు దేశంలో అనేక సంస్కరణలు రాజీవ్ గాంధీ ఘనతేనన్నారు. కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, బుడిగె గురువయ్య, సతీశ్, శ్రీనివాస్, బాలయ్య, వెంకట్‌రెడ్డి, బాబు, చంద్రం, లింగం, లింగంపల్లి శ్రీనివాస్, శంకర్‌లింగం, నాగరాజు, రవి, లక్ష్మి, అరవింద్ పాల్గొన్నారు.



కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త ముత్త రాజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా పార్టీ సభ్యత్వ బీమా నుంచి మంజూరైన రూ. రెండు లక్షల చెక్కును ఆర్థిక శాఖా మంత్రి ఈటల రాజేందర్ ఆదివారం మృతుడి భార్య కనుకవ్వకు అందించారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్ జిల్లాకు వెళ్తున్న మంత్రి మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి మృతుడి కుటుంబానికి బీమా చెక్కును అందించారు. ఆయనవెంట జెడ్పీటీసీ సభ్యుడు శరత్‌రావు, ఎంపీపీ దామోదర్, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ శోభారాణి, నాయకులు రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గుప్త, నర్సింగరావు, రవీందర్, మల్లేశం, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.



Zone Guide

నేటి నుంచి కబడ్డీ టోర్నమెంట్

నంగునూరు(సిద్దిపేట): బీజేపీ సిద్ధాంత కర్త పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల రాజుగౌడ్ తెలిపారు. ప్రభుత్వం ‘ఖేలో భారత్’ కింద దేశవ్యాప్తంగా ఆటల పోటీలు నిర్వహిస్తోందన్నారు. సోమవారం ఉదయం బద్దిపడగలో పోటీలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే జట్లు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963220585, 9949569964 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గుగ్గిల్ల గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల ప్రధాన కార్యదర్శి కనపర్తి కుబేర్ సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేవోజు లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా నారోజు రమేశ్, కోశాధికారిగా విశ్వోజు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా రేవోజు భద్రయ్య, సంయుక్త కార్యదర్శిగా సుద్దోజు కిష్టయ్య, సలహాదారులుగా నారోజు భాస్కరాచారి, విశ్వోజు లింగయ్య, కార్యవర్గ సభ్యులుగా చంద్రయ్య, నర్సింహాచారి, చంద్రమౌళి, శంకరాచారిని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

విద్యుత్ బిల్లు వసూలు క్యాంప్

నంగునూరు(సిద్దిపేట): పాలమాకుల, నంగునూరు, అంక్షాపూర్, రాంపూర్ గ్రామాల్లో సోమవారం విద్యుత్ బిల్లుల వసూలు క్యాంపు నిర్వహిస్తామని విద్యుత్ ఏఈ రియాజ్ అహ్మద్ తెలిపారు. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద క్యాంపు నిర్వహిస్తామని చెప్పారు.

ఇంటర్వ్యూ

కృష్ణప్రసాద్, ఏఈ

అంశం: విద్యుత్ సరఫరా

చిన్నకోడూరు



సాక్షి: చిన్నకోడూరు సెక్టార్ పరిధిలో ఎన్ని విద్యుత్ సబ్‌స్టేషన్‌లు ఉన్నాయి?

ఏఈ: ఆరు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి.

సాక్షి: ఫీడర్‌ల వారీగా విద్యుత్ సరఫరా ఎలా జరుగుతోంది?

ఏఈ: ఆయా విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో ఫీడర్‌ల వారీగా ఎలాంటి అంతరాయాలు కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నాం.

సాక్షి: ప్రస్తుతం మొత్తం ఎన్ని కనెక్షన్లు ఉన్నాయి?

ఏఈ: ప్రస్తుతం 4వేల300 వ్యవసాయ కనెక్షన్లు, 13వేల500 వాణిజ్య, గృహ కనెక్షన్లు ఉన్నాయి.

సాక్షి: రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఏఈ: రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా కృషిచేస్తున్నాం. సబ్‌స్టేషన్‌ల నుంచి వెళ్లే ప్రతి 11కేవీ విద్యుత్ లైన్‌ను నిరంతరం పరిశీలిస్తూ స్థానికంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నాం. చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతు చేసేందుకు సకాలంలో స్పందిస్తున్నాం.

సాక్షి: ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఏఈ: గ్రామాల్లో లూజ్ లైన్లను గుర్తిస్తూ వాటిని సరిచేసేందుకు ఇంటర్ పోల్స్‌కు ప్రతిపాదనలు పంపాం. ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కడైనా ప్రమాదభరితంగా మారితే సమాచారం అందిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటాం.

సాక్షి: కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తున్నారా?

ఏఈ: పొలాల వద్ద అధిక లోడ్ అవుతున్న ప్రాంతాల రైతులు డీడీలు తీస్తే అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేస్తాం. దీంతో లోవోల్టేజ్ సమస్య ఉండదు.

–చిన్నకోడూరు(సిద్దిపేట)

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ఠ పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.

a) కుంతకాలు	i) 4
b) రదనికలు	ii) 8
c) అగ్ర చర్వణకాలు	iii) 8
d) చర్వణకాలు	iv) 10
	v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.

a) పుర్రె ఎముకలు	i) 18
b) కపాల ఎముకలు	ii) 22
c) పక్కటెముకలు	iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు	iv) 30
	v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టిండాన్స్
2) టిండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మెటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియెసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.

జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు

జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

IBPS RRB Special
Reasoning

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75
and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):


Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3rd from left) 1 © 5 :
+2 +3
(3rd from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6th from left) G 9 A :
–2 –3
(6th from right) £ L ?
+2 +3


లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.



పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి




నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?



భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహాం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



వైభవంగా రాజేశ్వరస్వామి ఏకవింశతి వార్షికోత్సవం



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

హుస్నాబాద్‌రూరల్: పొట్లపల్లి స్వయంభు రాజేశ్వరస్వామి అలయ ఏకవింశతి వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. పొట్లపల్లిలో వెలసి రాజేశ్వరస్వామి 21 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో శ్రావణ మాస శివరాత్రి మహాన్యాస పూర్వక శతరుద్ర మహాభిషేకం చేశారు.భక్తులు అందరూ స్వామి వారి అభిషేకంలో పాల్గొని స్వామి దర్శనం చేసుకున్నారు.అనంతరం కోలాట బృందాలు వారి కోలాట నృత్యాలతో స్వామి కీర్తనలు అలసిస్తూ నృత్యాలు చేశారు. అర్చకులు మంత్రోచ్ఛరణలతో స్వామి అభిషేకాలు చేశారు.అభిషేకాల అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్క శ్రీనివాస్, వెంకటస్వామి, కానుగుల మోహన్, మార్కయ్య, మల్లయ్య, శాంత, నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా 'తీజ్'



బావి నుంచి నీరు తెస్తున్న యువతులు

నంగునూరు(సిద్దిపేట): బద్దిపడగ మధిర గ్రామం జేపీ తండాలో తీజ్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా ఐదో రోజు యువతులు బావి నుంచి నీరు తెచ్చి ప్రత్యేక పూజలు చేస్తూ మొలకలకు నీరు పోశారు. ఈ సందర్భంగా తండా నాయకులు బుక్యా గేమా నాయక్, మాలోత్ వస్రం మాట్లాడుతూ సుమారుగా వంద సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సేవాలాల్ మహరాజ్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు గోదుమలను బుట్టలో పోసి పెళ్లికాని యువతులు వారం రోజుల పాటు నియమ, నిష్టలతో పూజలు చేస్తారన్నారు. మొలకలను నానబెట్టి తొమ్మిది రోజుల తర్వాత నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తామని వివరించారు.

'బాల్ గేమ్స్'కు సర్వం సిద్ధం

- వర్గల్ నవోదయలో ఏర్పాట్లు
- నేడు, రేపు ఆటల పోటీలు
- రాష్ట్రం నలుమూలల నుంచి రానున్న విద్యార్థులు

వర్గల్(గజ్వేల్)

బాల్‌గేమ్స్ క్లస్టర్ మీట్ నిర్వహణకు వర్గల్ నవోదయ ముస్తాబైంది. సోమవారం నుంచి రెండు రోజులపాటు ఈ పోటీలు క్రీడాభిమానులను కనువిందు చేయనున్నాయి. క్లస్టర్ స్థాయిలో జరిగే ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని నవోదయ విద్యాలయాలకు చెందిన 300 మంది క్రీడాకారులు హాజరవుతున్నారు. పోటీల నిర్వహణకు వర్గల్ నవోదయలోని 400 మీటర్ల ట్రాక్‌తో కూడిన విశాలమైన స్టేడియం సిద్ధం చేశారు. బాస్కెట్‌బాల్ కోర్టును తీర్చిదిద్దారు. ఫుట్‌బాల్, వాలీబాల్, హ్యాండ్‌బాల్ కోర్టులను సిద్ధం చేశారు. స్టేడియంలో పోటీలకు సూచనగా రంగురంగుల జెండాలు ఏర్పాటు చేశారు.

ఐదు ఆటలు.. మూడు విభాగాలు

అయిదు బాల్‌గేమ్స్ (బాస్కెట్‌బాల్, వాలీబాల్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్) పోటీలు



ముస్తాబైన స్టేడియం

మూడు విభాగాలుగా నిర్వహించనున్నారు. అండర్–14, అండర్–17, అండర్–19 విభాగాలుగా బాల, బాలికలకు వేర్వేరుగా పోటీలు జరుగుతాయి. అత్యుత్తమ ప్రతిభ కనపరచిన వారిని మెదక్ క్లస్టర్ తరపున రిజినల్ స్థాయి బాల్‌గేమ్స్ మీట్‌కు ఎంపిక చేస్తారు. ఇక్కడ ఎంపికై న హ్యాండ్‌బాల్ జట్లు విజయనగరం (ఆంధ్రప్రదేశ్)లో, బ్యాడ్మింటన్ జట్లు ప్రకాశం జిల్లా (ఆంధ్రప్రదేశ్)లో, బాస్కెట్‌బాల్ జట్లు అనంతపురం (ఆంధ్రప్రదేశ్)లో, వాలీబాల్ జట్లు రాయచూర్(కర్నాటక)లో, ఫుట్‌బాల్ జట్లు మల్లప్పురం (కేరళ)లో తదుపరి టోర్నీలో చోటుకోసం తలపడతాయి.

వివిధ ప్రాంతాలకు..

వర్గల్ నవోదయలో క్రీడా ప్రావీణ్యం కలిగిన విద్యార్థులు క్లస్టర్‌లో సత్తా చాటుకునేందుకు వివిధ ప్రాంతాల్లో జరగనున్న క్లస్టర్ మీట్‌కు తరలివెళ్లారు. ఆదిలాబాద్‌లో జరిగే అథ్లెటిక్ మీట్‌కు 26 మంది, ఎగ్జిబిట్ ప్రదర్శనకు ఏడుగురు, కరీంనగర్ నవోదయలో జరిగే ఖోఖో, కబడ్డీ గ్రౌండ్ గేమ్స్ మీట్‌కు 41 మంది, యోగా, చెస్ పోటీలకు 13 మంది స్థానిక నవోదయ విద్యార్థులు వెళ్లారు.

రిహార్సల్స్ ప్రారంభం

బాల్‌గేమ్స్ మీట్‌కు ఒక రోజు ముందు ఆదివారం సాయంత్రం నుంచే వర్గల్ నవోదయలో వివిధ జిల్లాల క్రీడాకారులు రిహార్సల్స్ ప్రారంభించారు. ఈ మీట్‌లో ఆతిథ్య వర్గల్ నవోదయ నుంచి 50 మంది విద్యార్థులు తమ సత్తా చాటనున్నారు.ఉదయం 10.30 గంటలకు సంబరాలు ప్రారంభమవుతాయని వెంకటరమణ (ప్రిన్సిపాల్, వర్గల్ నవోదయ) తెలిపారు. ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరై ఈ సంబరాలు ప్రారంభిస్తారు. అన్ని నవోదయ విద్యాలయాల నుంచి క్రీడాకారులు, ఎస్కార్ట్ టీచర్లు ఆదివారం సాయంత్రానికే రిపోర్ట్ చేశారు. వారికి స్థానిక నవోదయలో బస కల్పించామన్నారు.

కొమురవెల్లిలో పోటెత్తిన భక్తులు

మల్లన్న నామస్మరణతో మారుమోగిన ఆలయం

కొమురవెల్లి(సిద్దిపేట): శ్రావణ మాసం ను పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి ని దర్శించుకోవడానికి ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో ఆల య ప్రాంగణాలు భక్తులతో నిండిపోయాయి. ఆదివారం మల్లికార్జునస్వామి ఆలయానికి తెలంగాణలోని పలు జిల్లా ల నుంచి భక్తులు భారీగా తరలివచ్చా రు. దీంతో ఆలయ ప్రాంగణంతో పాటు సమీపంలోని రాతిగీరలు, ఆలయ రాజ గోపురం, గంగిరేగు చెట్టు, కోడెల స్తంభం, ఒళ్లుబండ, గుట్టపై రేణుక ఎల్లమ్మ, నల్లపోచమ్మల ఆలయాలు భక్తులతో నిండి పోయాయి. ఆలయ ప్రాంగణం మల్లన్న నామస్మరణతో మారుమోగింది. మొక్కులు చెల్లించుకున్న భక్తులు స్వామిని దర్శించుకోవడానికి సుమారు గంట సమయం పట్టింది. భక్తులు తెల్లవారుజాముననే తలారు స్నానాలు చేసి ఒక్కపోద్దులతో తలనీలాలు స్వామికి అప్పగించారు. మరికొంత మంది భక్తులు మల్లన్నకు నైవేద్యాన్ని మడితో మట్టి కుండలలో వండి వాటిని రంగురంగులతో అలంకరించారు. శివసత్తులు ఆ భోనాలను ఎత్తుకొని డప్పు చప్పులతో చిందేతూ వీరగోలల విన్యాసాలు చేస్తూ స్వామికి మొక్కులు అప్పగించారు. గంగిరేగు చెట్టు వద్ద భక్తులు పట్నలు వేసి మొక్కులు అప్పగించారు.



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నంగునూరు(సిద్దిపేట): తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో 2017–18 సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ దేశిరెడ్డి, నంగునూరు ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ సాదుల నాగభూషణం తెలిపారు. సెప్టెంబర్ 4 వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా మీసేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లించాలన్నారు. సంబంధిత దరఖాస్తు ఫారాలు నంగునూరు పాఠశాలలో అందుబాటులో ఉంచామన్నారు. పదో తరగతి జనరల్ కేటరిగిలో పురుషులకు రూ.1,100, మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.700 ఫీజు చెల్లించాలన్నారు. అలాగే ఇంటర్ జనరలో కేటరిగిలో పురుషులకు రూ.1,300, మహిళలు, ఇతర కేటగిరిల వారికి రూ. వెయ్యి చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు పోన్ 9440126566 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆత్మీయ సమ్మేళనం

- 48 ఏళ్ల తర్వాత మరోమారు
- జ్ఞాపకాలు నెమరేసుకున్న సభ్యులు
- సిద్దిపేటలో తొలి క్లబ్ 'ఎవర్ గ్రీన్'

సిద్దిపేట జోన్: సరిగ్గా 48 ఏళ్ల క్రితం కుల మతాలకు అతీతంగా, కాలక్షేపం కోసం ఏర్పాటు చేసుకున్న క్లబ్ సభ్యులు సామాజిక సేవకు దోహదపడుతూ పరస్పర ఆత్మీయతను పెనవేసుకున్నారు. కాలం గిర్రును తిరిగింది. సభ్యులంతా ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. వారిలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేసి పదవి విరమణ పొందారు. మరికొందరు రాజకీయాల్లో కొనసాగారు. ఆత్మీయ సమ్మేళనం పేరుతో సిద్దిపేట పట్టణంలో నాలుగు దశాబ్దాల క్రితం ప్రముఖంగా వినబడిన 'ఎవర్ గ్రీన్' సభ్యులు ఆదివారం పట్టణ శివారులోని భైరి అంజయ్య గార్డెన్‌లో కలుసుకున్నారు. 1979లో స్థానికంగా డిగ్రీ పూర్తి చేసి, కాలక్షేపం కోసం ఒక జట్టుగా ఏర్పడిన పిడికెడు సభ్యుల సమూహమే ఈ ఎవర్ గ్రీన్ క్లబ్. స్థానిక కంచరిబజార్‌లోని ఒక కట్టెలమండీని కేంద్రంగా చేసుకుని ఏర్పడిన క్లబ్ అప్పట్లోనే వంద మంది సభ్యులతో కొనసాగింది. వారిలో ప్రస్తుతం రాజకీయంగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఫారూఖ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంప మహేందర్‌రావుతో పాటు ప్రస్తుత రాష్ట్ర ఫిల్మ్ చాంబర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, ప్రముఖ వైద్యులు డా. రాంచందర్‌రావు, సిద్దిపేట, జక్చర్ల మార్కెట్ కమిటీ మాజీచైర్మన్‌లు వెనిశెట్టి రాజమౌళి, రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ సీనియర్ సికిందర్, మాజీ కౌన్సిలర్‌లు మార్క రాందాస్, చాంద్‌పాషా, సీనియర్ సిటిజన్‌లు మోబీన్ అలీ, అయిత కృష్ణకుమార్, మార్క లక్ష్మణ్, బుచ్చయ్య, రాందాస్ త్రయంతో పాటు మరో 50 మంది సభ్యులున్నారు. ప్రస్తుతం వీరంతా మరోసారి ఆప్యాయంగా ఒకే వేదికపై కలిసి తమ అనుభూతులను పంచుకున్నారు.



ఎవర్ గ్రీన్ క్లబ్ సభ్యులు

నా ఎదుగుదలకు 'ఎవర్‌గ్రీనే'..



ఒక కట్టెల వ్యాపారిగా సిద్దిపేటలో స్థిరపడిన నాకు రాజకీయంగా మాజీమంత్రి మదన్‌మోహన్ గురువైతే, ఉన్నత స్థాయికి చేరడానికి ఎవర్ గ్రీన్ క్లబ్ దోహదపడింది. తొలిసారి కంచరి బజారు నుండి కౌన్సిలర్‌గా రాజకీయాల్లో ప్రత్యక్ష పోటీకి దిగితే సభ్యులు సమష్టిగా కృషి చేసి విజయానికి దోహదపడ్డారు. నాటి కౌన్సిలర్ నుంచి నేటి ఎమ్మెల్సీ వరకు ప్రతి అడుగు వెనుక క్లబ్ సభ్యుల ప్రోత్సాహం ఉంటుంది.

–ఫారూఖ్ హుస్సేన్, ఎమ్మెల్సీ

రూ. 16 చెల్లించి సభ్యుడిగా..



మాది మిట్టపల్లి స్వగ్రామం. అయినప్పటికీ సిద్దిపేటలో 1979లో ఏర్పాటు చేసిన ఎవర్ గ్రీన్ క్లబ్‌లో రూ. 16 లు చెల్లించి సభ్యునిగా చేరా. ఈ క్లబ్‌తో బంధం చాలా గొప్పది. ఇప్పటికీ సభ్యులతో అలాగే కొనసాగుతున్నా. భవిష్యత్‌లో కూడా ఈ ఆత్మీయ సమ్మేళనం కొనసాగాలి.

–ప్రతాని రామకృష్ణగౌడ్, ఫిలిం చాంబర్ అధ్యక్షులు



బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండలం పోతారం రోడ్డుపై కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్ నడపడంతో నిండా గుంతలు పడి ధ్వంసమైంది. దాంతో తరచూ వాహనాలు అదుపు తప్పుతున్నాయి. రాత్రి సమయంలో చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాల్సి ఉంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

ప్రహరీతోనే సరి..

కనీస వసతులు కూడా లేకుండా కాంపౌండ్ వాల్‌కే పరిమితమైన మినీ స్టేడియం అలంకారప్రాయంగా మిగిలింది. ప్రభుత్వం క్రీడాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ప్రోత్సాహం లేక గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభ మరుగునపడిపోతోంది.

–బెజ్జంకి(సిద్దిపేట)

ఊడిపోయిన మినీ స్టేడియం గేట్





నిరుపయోగంగా ఉన్న మినీ స్టేడియం

- నిలిచిన మినీస్టేడియం నిర్మాణం
- మౌలిక వసతులూ లేని వైనం
- క్రీడాకారుల అసంతృప్తి

దాదాపు 15 సంవత్సరాల క్రితం బెజ్జంకిలో మినీ స్టేడియం మంజూరయ్యింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో సుమారు ఐదెకరాల స్థలాన్ని కేటాయించారు. చుట్టూ ప్రహరీ కూడా నిర్మించారు. తరువాత దాన్ని పట్టించుకునే నాథుడే లేకపోయాడు. దాంతో ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయి. రాత్రయితే స్టేడియం మందుబాబుల అడ్డాగా మారింది. ప్రహరీకి ఉన్న గేట్ కూడా ఊడిపోయింది. ప్రస్తుతం మైదానాన్ని పశువులు మేపేందుకు ఉపయోగిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై స్థానిక యువకులు, క్రీడాకారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఇటీవల బెజ్జంకి ఎస్‌ఐ అభిలాష్ మైదానాన్ని చదును చేయించారు. క్రీడాకారులకు ఉపయోగపడేలా మైదానం, రన్నింగ్ ట్రాక్ లేక క్రీడాకారులు అసంతృప్తికి గురవుతున్నారు. వసతులలేమితో సరిగా సాధన చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రోజూ రోడ్డుపైనే వాకింగ్ చేయాల్సి వస్తోందని, వ్యాయామానికి తగిన సదుపాయాలు లేవని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మరోవైపు పోలీసు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులు తగిన సామగ్రి, సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షార్ట్‌పుట్, లాంగ్‌జంప్, హైజంప్ తదితర క్రీడల సాధన కోసం తగిన సదుపాయాలు కల్పించి, మైదానాన్ని చదును చేసి వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు. మౌలిక వసతులతోపాటు, బోర్ మోటార్‌ను కూడా ఏర్పాటు చేసి క్రీడాకారులకు ఉపయుక్తంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

అన్ని హంగులతో నిర్మించాలి



బెజ్జంకిలో 15సంవత్సరాల క్రితం మంజూరైన మినీ స్టేడియంలో అన్ని వసతులూ కల్పించి క్రీడాకారులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలి. కనీస వసతులు లేక క్రీడాకారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పోలీస్, ఆర్మీ, తదితర ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు స్టేడియం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

–రజినీకాంత్, బీజేపీ నాయకుడు

మరింత రాణిస్తాం

బెజ్జంకి మినీస్టేడియంలో వసతులు కల్పిస్తే మరింతగా రాణిస్తాం. ఇక్కడి యువకులు క్రీడలపై ఉత్సాహం, ఆసక్తి ఉన్నా సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం మినీ స్టేడియాన్ని తీర్చిదిద్ది వినియోగంలోకి తేవాలి. ఇక్కడ హ్యాండ్‌బాల్ క్రీడాకారులు ఎక్కువగా ఉన్నారు. అందరూ మంచి ప్రతిభ గలవారే. ప్రభుత్వం ప్రోత్సహిస్తే వారు మరింతగా రాణిస్తారు. ఈ ప్రాంతానికి మంచి పేరు తెస్తారు.

–లక్ష్మణ్, క్రీడాకారుడు, బెజ్జంకి

న్యూస్ బాక్స్

గుగ్గిల్లలో స్వచ్ఛభారత్



మోటార్‌కు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గుగ్గిల్ల పాలక వర్గం, బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మూడోవార్డులో ఆదివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. రోడ్డు కిరువైపులా ఉన్న ముళ్ల పొదలను తొలగించారు. బోరుమోటార్‌ను బాగుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్‌గౌడ్, అశోక్, శ్రీనివాస్, కనుకయ్య, భాస్కర్, నవీన్, డీపీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

బెజ్జంకి(సిద్దిపేట):

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని బెజ్జంకి జెడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శరత్‌రావు సూచించారు. మండలంలోని లక్ష్మీపూర్‌లో ఆదివారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షిస్తేనే హరితహారం లక్ష్యం నెరవేరుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దామోదర్, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ అభిలాష్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గుప్త, సర్పంచ్ శంకరయ్య, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్, నర్సింగరావు, ఎండీ. అజీజ్, శేఖర్‌బాబు, భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

ఫారూఖ్‌కు నైతికత లేదు: కాంగ్రెస్

విమర్శలు మానుకోవాలని హితవు

చిన్నకోడూరు(సిద్దిపేట): కాంగ్రెస్ పార్టీని, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిని ఎమ్మెల్సీ ఫారూఖ్ విమర్శిస్తే సహించబోమని యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అత్తు పేర్కొన్నారు. నాయకులు వంగరి నాగరాజు, వహేబ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. పదవుల కోసం పార్టీలు మార్చే ఫారూఖ్ తన వైఖరి మార్చుకోవాలన్నారు. సమావేశంలో సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

ఫారూఖ్‌కు కాంగ్రెస్ రాజకీయ భిక్ష

రాజకీయంగా ఉన్నత పదవులను అందించి గుర్తింపునిచ్చిన కాంగ్రెస్‌ను విమర్శించడం ఎమ్మెల్సీ ఫారూఖ్‌కు తగదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సొప్పదండి చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తల్లిలాంటి కాంగ్రెస్‌ను విమర్శిస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో నాయకులు మీసం నాగరాజు, మహిళా విభాగం డివిజన్ అధ్యక్షురాలు వనం సంధ్యారాణి తదితనేలే పాల్గొన్నారు.

జగ్గారెడ్డిపై విమర్శలు సిగ్గుచేటు

కాంగ్రెస్ పెట్టిన రాజకీయ భిక్షతో ఇంత స్థాయికి ఎదిగి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ వీడి టీఆర్‌ఎస్‌లో చేరిన ఫారూఖ్ హుస్సేన్ జగ్గారెడ్డిని విమర్శించడం హాస్యాస్పదమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిటి శ్రీనివాస్ అన్నారు. రెండు సార్లు కార్పొరేషన్ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా కాంగ్రెస్ చలవతో పదవులు పొందిన ఆయన పార్టీని విమర్శించడం సమంజసం కాదన్నారు. ఫారూఖ్ ఏనాడూ పార్టీ అభ్యున్నతికి పాటుపడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తన కోటా నిధులు పర్సటేంజీలకు అమ్ముకున్న ఫారూఖ్ కాంగ్రెస్‌ను విమర్శించడం సిగ్గుచేటన్నారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి చేసిన అభివృద్ధిలో ఒక శాతం కూడా సిద్దిపేట బాగు కోసం కృషిచేయలేదన్నారు. నాయకులు యాదగిరి, నాగరాజు, లక్ష్మి, నర్సవ్వ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ప్రమాదాలు నివారించాలి



చిన్నకోడూరు(సిద్దిపేట): రాజీవ్‌రహదారిపై చిన్నకోడూరు మండలం రామునిపట్ల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధాన కూడలిలో నిత్యం ప్రమాదాలు జరుగతున్నాయి. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. రాజీవ్‌రహదారిపై ఉన్న గ్రామాల వద్ద సబ్‌వేలు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు నివారించవచ్చు. అవసరమున్న చోట స్పీడ్ బ్రేకర్లు వేయాలి.

–బత్తుల మల్లేశం, గోనెపల్లి

వెండితెర



సిద్దిపేటలో..

నేనే రాజు.. నేనే మంత్రి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

జయ జానకీనాయక
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

లై
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

ఫిదా
సీతారామాంజనేయ

కూరగాయల ధరలు

సిద్దిపేట రైతు బజారులో కిలోకు..

టమాట	40
వంకాయ	25
నల్ల వంకాయ	18
బెండకాయ	26
పచ్చిమిర్చి	40
దొడ్డు మిరి	48
కాకరకాయ	35
బీరకాయ	38
క్యాబేజీ	18
క్యారెట్	30
దొండకాయ	08
బీన్నీస్	38
అలుగడ్డ	18
ఉల్లిగడ్డ	15
ఎర్ర ఉల్లిగడ్డ	12
చిక్కుడు	20
గోరు చిక్కుడు	40
పాపడ చిక్కుడు	30
చామగడ్డ	30
బుడమకాయ	08
దోస	18
కీరదోస	15
బీట్‌రూట్	24
అల్లం	45
ఎల్లిగడ్డ	55
చితపండు	120
క్యాప్సికం	44
పల్లికాయ	36
ములకాయలు	35

'కాంగ్రెస్‌వి స్వార్థ రాజకీయాలు'

సిద్దిపేటరూరల్: కాంగ్రెస్ నేతలు దీక్షల పేరిట స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని సిద్దిపేట ఆత్మ కమిటీ డైరెక్టర్ కనకమల్లయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాల విషయంలో కాంగ్రెస్ నేతలు దీక్షలు చేయడం సిగ్గుచేటన్నారు. సంగారెడ్డికి కేటాయించిన మెడికల్ కళాశాలను సిద్దిపేటకు తరలించారని జగ్గారెడ్డి, కరీంనగర్‌కు మంజూరైన కళాశాలను సిద్దిపేట తరలించారని పొన్నం ప్రభాకర్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ప్రతిపక్షాలకు తగదన్నారు. తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టుల నిర్మాణం తలపడితే అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు.



గర్జించిన మృగరాజులు

సిద్దిపేటజోన్: రోడ్డుపై మృగరాజులు ఇలా ఫోజిచ్చాయేంటని అవాక్కయ్యారా.. అదేం లేదు లెండి.. ఆదివారం సిద్దిపేటలోని ఎంపీడీఓ చౌరస్తాలో నాలుగు మృగరాజుల ప్రతిమలను రోడ్డు పక్కన పెట్టారు. గణేశుడి భారీ ప్రతిమను హైదరాబాద్ నుంచి తరలించి వాహనం నుంచి సింహాల ప్రతిమలను రోడ్డుపై పెట్టిన సమయంలో 'సాక్షి' క్లిక్ మనిపించింది.

'బాల వికాస' ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు

సిద్దిపేటరూరల్:

మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో బాలవికాస స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం లక్ష్మీనరసింహ, లూసిడ్ ఆస్పత్రులు సంయుక్తంగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ ఫణీందర్‌రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంతకుముందు వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఎల్లవ్వ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, సంస్థ కో–ఆర్డినేటర్ శంకర్, డీఏలు రాజు, శ్రావణ్ పాల్గొన్నారు.



సిద్దిపేట రూరల్: లక్ష్మీదేవిపల్లిలో వైద్యశిబిరం

గాగిల్లాపూర్‌లో...

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గాగిల్లాపూర్‌లో ఆదివారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 140మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఐమిత్ర బృందం సభ్యులు రాజు, సంపత్ పరీక్షలు నిర్వహంచారు. కార్యక్రమంలో సర్పంచ్ మాచం శ్రీనివాస్, ఉపసర్పంచ్ భాస్కర్ రెడ్డి, వైద్యాధికారి జగన్, ప్రశాంత్, ఇన్‌చార్జి రాజమౌళి, రమేశ్, లక్ష్మన్, డీఏ ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



కొమురవెల్లి(సిద్దిపేట): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కొమురవెల్లిలోని కార్యాలయంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ అడుగుజాడల్లో నడవాలని నాయకులు పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలకు ఓటు హక్కుతో పాటు దేశంలో అనేక సంస్కరణలు రాజీవ్ గాంధీ ఘనతేనన్నారు. కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, బుడిగె గురువయ్య, సతీశ్, శ్రీనివాస్, బాలయ్య, వెంకట్‌రెడ్డి, బాబు, చంద్రం, లింగం, లింగంపల్లి శ్రీనివాస్, శంకర్‌లింగం, నాగరాజు, రవి, లక్ష్మి, అరవింద్ పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు



బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త ముత్త రాజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా పార్టీ సభ్యత్వ బీమా నుంచి మంజూరైన రూ. రెండు లక్షల చెక్కును ఆర్థిక శాఖా మంత్రి ఈటల రాజేందర్ ఆదివారం మృతుడి భార్య కనుకవ్వకు అందించారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్ జిల్లాకు వెళ్తున్న మంత్రి మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి మృతుడి కుటుంబానికి బీమా చెక్కును అందించారు. ఆయనవెంట జెడ్పీటీసీ సభ్యుడు శరత్‌రావు, ఎంపీపీ దామోదర్, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ శోభారాణి, నాయకులు రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గుప్త, నర్సింగరావు, రవీందర్, మల్లేశం, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

Zone Guide

నేటి నుంచి కబడ్డీ టోర్నమెంట్

నంగునూరు(సిద్దిపేట): బీజేపీ సిద్ధాంత కర్త పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల రాజుగౌడ్ తెలిపారు. ప్రభుత్వం 'ఖేలో భారత్' కింద దేశవ్యాప్తంగా ఆటల పోటీలు నిర్వహిస్తోందన్నారు. సోమవారం ఉదయం బద్దిపడగలో పోటీలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే జట్లు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963220585, 9949569964 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గుగ్గిల్ల గ్రామంలో విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల ప్రధాన కార్యదర్శి కనపర్తి కుబేర్ సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేవోజు లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా నారోజు రమేశ్, కోశాధికారిగా విశ్వోజు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా రేవోజు భద్రయ్య, సంయుక్త కార్యదర్శిగా సుద్దోజు కిష్టయ్య, సలహాదారులుగా నారోజు భాస్కరాచారి, విశ్వోజు లింగయ్య, కార్యవర్గ సభ్యులుగా చంద్రయ్య, నర్సింహాచారి, చంద్రమౌళి, శంకరాచారిని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

విద్యుత్ బిల్లు వసూలు క్యాంప్

నంగునూరు(సిద్దిపేట): పాలమాకుల, నంగునూరు, అంక్షాపూర్, రాంపూర్ గ్రామాల్లో సోమవారం విద్యుత్ బిల్లుల వసూలు క్యాంపు నిర్వహిస్తామని విద్యుత్ ఏఈ రియాజ్ అహ్మద్ తెలిపారు. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద క్యాంపు నిర్వహిస్తామని చెప్పారు.

ఇంటర్వ్యూ



కృష్ణప్రసాద్, ఏఈ
అంశం: విద్యుత్ సరఫరా
చిన్నకోడూరు



సాక్షి: చిన్నకోడూరు సెక్టార్ పరిధిలో ఎన్ని విద్యుత్ సబ్‌స్టేషన్‌లు ఉన్నాయి?
ఏఈ: ఆరు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి.
సాక్షి: ఫీడర్‌ల వారీగా విద్యుత్ సరఫరా ఎలా జరుగుతోంది?
ఏఈ: ఆయా విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో ఫీడర్‌ల వారీగా ఎలాంటి అంతరాయాలు కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నాం.
సాక్షి: ప్రస్తుతం మొత్తం ఎన్ని కనెక్షన్లు ఉన్నాయి?
ఏఈ: ప్రస్తుతం 4వేల300 వ్యవసాయ కనెక్షన్లు, 13వేల500 వాణిజ్య, గృహ కనెక్షన్లు ఉన్నాయి.
సాక్షి: రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
ఏఈ: రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా కృషిచేస్తున్నాం. సబ్‌స్టేషన్‌ల నుంచి వెళ్లే ప్రతి 11కేవీ విద్యుత్ లైన్‌ను నిరంతరం పరిశీలిస్తూ స్థానికంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నాం. చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతు చేసేందుకు సకాలంలో స్పందిస్తున్నాం.
సాక్షి: ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?
ఏఈ: గ్రామాల్లో లూజ్ లైన్లను గుర్తిస్తూ వాటిని సరిచేసేందుకు ఇంటర్ పోల్స్‌కు ప్రతిపాదనలు పంపాం. ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కడైనా ప్రమాదభరితంగా మారితే సమాచారం అందిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటాం.
సాక్షి: కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తున్నారా?
ఏఈ: పొలాల వద్ద అధిక లోడ్ అవుతున్న ప్రాంతాల రైతులు డీడీలు తీస్తే అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేస్తాం. దీంతో లోవోల్టేజ్ సమస్య ఉండదు.

–చిన్నకోడూరు(సిద్దిపేట)



మండల పరిధిలోని మోతెలో అంతర్గత రోడ్లు చినుకు పడితే చాలు చిత్తడిగా మారుతున్నాయి. రోడ్లన్నీ బురదమయం కావడంతో నడవడానికి వీలు లేకుండా మారుతున్నాయి. ద్విచక్రవాహనాలు అదుపు తప్పుతున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అంతర్గత రోడ్లకు మరమ్మతు చర్యలు చేపట్టి సమస్యకు పరిష్కారం చూపాలి. – మిరుదొడ్డి(దుబ్బాక)

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

దొరల కోట.. 'పోతారెడ్డిపేట'

- అభివృద్ధిలో ముందంజ
- మండలంలోనే పెద్ద గ్రామం
- దోమకొండ దొరలతో బంధుత్వం
- గత చరిత్రను చాటిచెప్పే పురాతన గడులు, బురుజులు
- పెద్దచెరువుతో 10 గ్రామాలకు సాగునీరు



చారిత్రక సాక్ష్యం దొరల గడి



పూర్తయిన వైకుంఠధామం

మనఊరు

దుబ్బాక రూరల్(దుబ్బాక):పల్లెలంటే ఆత్మీయతకు, అనురాగానికి తీపి గుర్తులు.. పచ్చని పంట పొలాలతో ఎటు చూసినా హరితమయంగా కనిపిస్తూ ఆహ్లాదకర వాతావరణంతో హాయిని పంచుతాయి. పొలాల మధ్యన గుంతలు నీటితో నిండి హాయిని గొలుపుతాయి. పొద్దున లేచిన నుండి మొదలుకుని సాయంత్రం వరకు తమ పొలాల వద్ద పని చేసుకుంటూ జీవించే 'పోతారెడ్డిపేట' గ్రామంపై 'సాక్షి' మన ఊరు స్పెషల్ ఫోకస్... దుబ్బాక మండలం పోతారెడ్డిపేట గ్రామం మెదక్, కామారెడ్డి జిల్లాల సరిహద్దున ఉంటుంది. సరిహద్దు జిల్లా మెదక్ నస్కల్, కల్వకుంట గ్రామాలు ఉన్నాయి. కామారెడ్డి జిల్లా తుజాల్‌పూర్ గ్రామం ఉంది. ఈ గ్రామానికి వెళ్లాలంటే కూడవెళ్లి పెద్దవాగు, చిన్నవాగు దాటి వెళ్లాలి. 25కిలో మీటర్ల దూరంలో రామాయంపేట-కామారెడ్డి, నిజామాబాద్‌ను కలిపే జాతీయ రహదారి వస్తుంది. మెదక్-సిద్దిపేట జిల్లాల సరిహద్దులో ఉన్న ఈ గ్రామం మండలంలోనే పెద్దది.

పూర్వ కాలంలో దొరలు ఇక్కడ స్థానికంగా స్థిర పడ్డారు. దోమకొండ దొరలకు ఇక్కడి దొరలకు దగ్గరి బంధుత్వం ఉంది. గ్రామంలో పురాతన గడి, సెంట్రి కోసం రాళ్లతో కట్టిన బురుజులు ఉన్నాయి. వాటిపై సెంట్రీ కోసం బంట్రోతులను పెట్టేవారని గ్రామంలోని పెద్దమనుషులు చెబుతారు. గ్రామంలో 900కుటుంబాలు, 2100 ఓటర్లు, జనాభా4000వరకు ఉంటారు. రెడ్డి, రావులు, ముదిరాజ్, గొల్లకుర్మలు, కోమట్లు, గౌడ కులస్తులు, పద్మశాలి, మాల, మాదిగ, చాకలి, కుమ్మరి, కమ్మరి, ఎరుకల, ఒడ్డెరలు, అవుసుల, బెస్తకులస్తులు, మంగళి, ముస్లింలు, జంగం కులాలకు చెందిన వారు ఉన్నారు. ఈ గ్రామ శివారులో పెద్దచెరువు ఉండి ఇక్కడి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని పంచుతాయి. పెద్దచెరువు సిద్దిపేట డివిజన్‌లోనే పెద్దది. ఈ చెరువు ద్వారా పది గ్రామాల ప్రజల వ్యవసాయ సాగుకు నీరందుతుంది. ఇక్కడి ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తారు. పెద్ద చెరువు నుంచి వచ్చే నీటితో ఇక్కడి ప్రజలు వ్యవసాయం చేసుకుంటారు. పెద్ద చెరువు ద్వారా 900 ఎకరాల వరకు సాగుకు నీరందుతుంది. ఇక్కడ ప్రభుత్వ ఉపాధ్యాయులు10, కాంట్రాక్టు, ప్రైవేట్ సంస్థల్లో పని చేసే వారు 50 మందికి పైగా ఉన్నారు. ఎమ్మెల్యే రామలింగారెడ్డి కృషితో గ్రామం అభివృద్ధిలో ముందంజలో దూసుకుపోతుంది. ఈ గ్రామం పచ్చని పంట పొలాలతో కళకళలాడుతోంది. ఇక్కడి ప్రజలు పొద్దున లేచినప్పటి నుంచి సాయంత్రం వరకు పంట పొలాల్లో పనులు చేసుకుంటారు. ఇక్కడి గ్రామ ప్రజలు వ్యవసాయంతో పాటు అందుకు అనుబంధంగా ఉండే ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉంటారు. కాలనుగుణంగా వీచే పండ్లు, ఫలాలను తీసుకెళ్లి మార్కెట్లో విక్రయిస్తారు. ఇక ఇంటికి చుట్టాలొస్తే సకల మర్యాదలకు కొదవే లేదు. పల్లె వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ ఉండే ఈ గ్రామ వాతావరణానికి తగినట్టుగా ప్రజలు కష్టపడి పని చేస్తారు.



పోతారెడ్డిపేట గ్రామ పంచాయతీ

ఎమ్మెల్యే కృషితోనే గ్రామాభివృద్ధి



ఎమ్మెల్యే కృషితోనే మాగ్రామం అభివృద్ధిలో ముందుకు దూసుకు పోతోంది. మా గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతీ ఇంటికి నల్లాలు బిగిస్తున్నాం. ప్రతీ వీధిలో సీసీ రోడ్డు వేశాం. వైకుంఠ దామం పనులు పూర్తయ్యాయి. అదే విధంగా నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నాం. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. – చింతల జ్యోతికృష్ణ, గ్రామ సర్పంచ్

న్యూస్ బాక్స్

వయోజనులకు రాతపరీక్ష



అంకిరెడ్డిపల్లిలో పరీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

రాయపోలు(దుబ్బాక): సాక్షర భారత్ కార్యక్రమం కింద దౌల్తాబాద్, రాయపోలు మండలాల్లో వయోజనులకు రాతపరీక్ష నిర్వహించారు. రెండు మండలాల్లోని ఆయా పంచాయతీలలో 10 మంది చొప్పున వయోజనులకు జాతీయ సాక్షరతా మిషన్ కింద పరీక్ష నిర్వహించారు. వారికి ఎంత వరకు అక్షరజ్ఞానం వచ్చిందో సామర్థ్య పరీక్ష ద్వారా తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లోని పరీక్ష నిర్వహణ కేంద్రాలను మండల సమన్వయకర్త సంతోష్‌కుమార్ పర్యవేక్షించారు.

లబ్ధిదారులకు చెక్కుల అందజేత



లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న ఎంపీటీసీ భైరయ్య

మిరుదొడ్డి(దుబ్బాక): మండలంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు ఆదివారం అధికారులు చెక్కులు అందించారు. ఎంపీటీసీ గొట్టం భైరయ్య నేతృత్వంలో గ్రామ కార్యదర్శి రవీందర్, కారోబారి గడ్డం గంగాధర్‌లు ఇంటింటికీ తిరిగి మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు చెక్కులను అందించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

బియ్యం నాణ్యతలో ప్రధానోధ్యాయులదే బాధ్యత



వెంకటయ్య, ఎంఈఓ

దుబ్బాకరూరల్(దుబ్బాక): సివిల్ సప్లై గోదాం నుండి ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేసే బియ్యంలో తుట్టెలు, పురుగులు వస్తే వెంటనే బియ్యాన్ని సివిల్ సప్లై గోదాంకు పంపించాలని మండల విద్యాధికారి వెంకటయ్య తెలిపారు. ఆదివారం దుబ్బాకలో విలేకర్లతో మాట్లాడుతూ పాఠశాలకు సరఫరా చేసే బియ్యంను ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు. తుట్టెలు, పురుగులు పడిన బియ్యాన్ని వండినట్లు తెలిస్తే పాఠశాల ప్రధానోపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం వహించకుండా బియ్యం విషయంలో శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.

లోకల్ వాయిస్

ప్రహరీ నిర్మించండి



మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డిలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేక పోవడంతో పందులు, కుక్కలు పశువులు సంచరిస్తున్నాయి. దీంతో పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. మధ్యాహ్న భోజన సమయంలో పందులు, కుక్కలు విద్యార్థుల మధ్య తిరుగుతున్నాయి. దీంతో విద్యార్థులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదు. పెద్ద సార్లు కల్పించుకుని పాఠశాలకు ప్రహరీ నిర్మిస్తే బాగుంటది.

– దేవేందర్, స్థానికుడు, మిరుదొడ్డి



సాక్షి సిద్దిపేట
సోమవారం | ఆగస్టు | 21 | 2017

వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయక (శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:జయ జానకి నాయక 11.00,2.00,6.0,9.0 –సంతోష్
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00 నేనేరాజు నేనే మంత్రి(యాదగిరి)

న్యూస్ బాక్స్

ఘనంగా రాజీవ్ జయంతి



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న భూపాల్‌గౌడ్

మిరుదొడ్డి(దుబ్బాక): భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రమైన మిరుదొడ్డిలో ఆదివారం యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు చెన్నై భూపాల్ గౌడ్ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకై ప్రతీ కార్యకర్త నడుచుకుంటామని ప్రతిన బూనారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి, నర్సింహులు, అంజాగౌడ్, కిష్టాగౌడ్, బాలమల్లు గౌడ్, రాజు, రాజాగౌడ్, పర్శరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

దుబ్బాకరూరల్(దుబ్బాక): దుబ్బాక తహసిల్దార్ కార్యాలయంలో ప్రతీ సోమవారం ప్రజావాణి నిర్వహిస్తారు. మండలంలోని ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తహసీల్దార్ అరుణ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

పీఆర్టీయూ మండల కమిటీ



జయప్రకాష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి

మిరుదొడ్డి(దుబ్బాక):మండల పీఆర్టీ యూ మండల అధ్యక్షుడిగా స్వర్గం రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా జయప్రకాష్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడుగా లక్ష్మయ్య, మహిళా అధ్యక్షురాలిగా సుజాత, కార్యదర్శిగా నగేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పీఆర్టీయూ జిల్లా నాయకులు నాగిరెడ్డి, సంతోష్‌రెడ్డి, రాజిరెడ్డి, నర్సింహులు, మల్లేశం, కనకారెడ్డి, గిరేందర్, ఎల్లేష్, రాజాగౌడ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోడ్డుకు మోక్షం



మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి లింగుపల్లి కంకర రోడ్డుకు మోక్షం కలిగింది. కంకర తేలి అధ్వానంగా మారిన రోడ్డుతో స్థానికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజల విజ్ఞప్తులకు స్పందించిన దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి స్పందించి రోడ్డు మరమ్మతు చర్యలకు ఆదేశించారు. దీంతో అధికారులు మరమ్మతు చర్యలు చేపట్టారు. రోడ్డు సమస్యకు పరిష్కారం లభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– మిరుదొడ్డి(దుబ్బాక)

మండల రెడ్డి సంఘం కమిటీ ఏర్పాటు



నర్సింహారెడ్డికి నియామక పత్రాన్ని అందిస్తున్న నాయకులు

మిరుదొడ్డి(దుబ్బాక): మండల రెడ్డి సంఘం కమిటీ ఆదివారం మిరుదొడ్డిలోని మహంకాళీ ఆలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం మండల అధ్యక్షుడిగా మజ్జిగ నర్సింహారెడ్డి (అందె), కార్యదర్శిగా వల్లకొండ సంజీవరెడ్డి (మిరుదొడ్డి)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా గుండం మల్లారెడ్డి (కొండాపూర్), రెడ్డి సంఘం యువత అధ్యక్షుడుగా సత్తురాజిరెడ్డి (మిరుదొడ్డి)ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక తెలంగాణ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ పుర్మ రాజిరెడ్డి, కో కన్వీనర్ తోట అంజిరెడ్డి సమక్షంలో జరిగాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి జక్కిరెడ్డి నరేందర్‌రెడ్డి, రాష్ట్ర సలహాదారులు వంటేరు గోపాల్‌రెడ్డి, రాష్ట్ర యువత సభ్యులు వంటేరు మహిపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు నలుసాని పురుషోత్తంరెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు తోట కమలాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, బాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి,రాంరెడ్డి, సిద్ధారెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా మిషన్ భగీరథ పనులు



రోడ్డు పై నీరు నిలిచిన దృశ్యం



రోడ్డుపై దిగబడిన వాహనం

- లీకవుతున్న పైప్‌లైన్
- బురదమయంగా వెంకట్రావుపేట రోడ్డు
- ఇబ్బందుల్లో వాహన చోదకులు

తొగుట(దుబ్బాక): మిషన్ భగీరథ పనులు నాసిరకంగా చేపట్టడంతో పైప్‌లైన్ లీకై నీరంతా రోడ్డుపైకి చేరుతోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్లు మరియు భవనాల శాఖ రోడ్డును కాంట్రాక్టర్ తవ్వి పైప్‌లైన్ నిర్మించారు. వెంకట్రావుపేట గ్రామంలో ప్రవేశించే చౌరస్తా వద్ద రోడ్డు గుంతల మయంగా తయారైంది. సికింద్రాబాద్ నుండి కామారెడ్డికి వెళ్లే ప్రధాన రహదారి పై నిత్యం భారీ సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. ఇదే రోడ్డు పై జిల్లా కేంద్రమైన సిద్దిపేటకు, అటు రాయపోల్, దౌల్తాబాద్ మండలాలకు ప్రజలు తమ అవసరాల కోసం వెళ్తుంటారు. మూడు రోడ్లు కలిసేచోట పైప్‌లైన్ లీకవడంతో రోడ్డు బురదమయంగా మారింది. వాహనాలు తిరగడంతో రోడ్డు గుంతలమయంగా తయారైంది. పగటి సమయంలో వాహనాలు దిగబడితే ట్రాక్టర్లతో బయటకు లాగి పంపిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడిగాయాలపాలవుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తంచేశారు. వ్యవసాయ బావుల వద్దకు పశువులను తీసుకు పోవాలన్నా నడవలేని పరిస్థితి నెలకొంది. పైప్‌లైన్ లీకవుతోందని సంబంధిత అధికారులకు, రోడ్లు, భవనాల శాఖ ఏఈకి ఫోన్ ద్వారా సమాచారం అందించిన వారు స్పందించడం లేదన్న ఆరోపణలున్నాయి. రోడ్డు పైన నీరు నిలిచి పెద్ద గుంతలా మారింది. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అదికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.


Zone Guide

నేడు నీలకంఠేశ్వర శావ ఊరేగింపు

దుబ్బాక: మండల కేంద్రమైన దుబ్బాకలో శ్రావణ మాస ఆఖరి సోమవారాన్ని పురస్కరించుకుని నేడు నీలకంఠేశ్వర ఉత్సవ విగ్రహాలతో శావ ఊరేగింపు సేవా కార్యక్రమాన్ని నీలకంఠ సంఘం అధ్యక్షుడు మర్గల సత్యానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ఉదయం 8 గంటలకు నీలకంఠ మహిళా సంఘ సభ్యులచే మంగళహారతులతో స్వామివారి ఊరేగింపు, ఉదయం 8.30 గంటలకు రుద్రాభిషేకంతో పాటు స్వామివారికి ప్రత్యేక సామూహిక పూజలు నిర్వహిస్తామని వెల్లడించారు. మధ్యాహ్నం 1.15 గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాలతో శావ ఊరేగింపు, బాజాభజంత్రీలు, సన్నాయి పాటలు, కోలాటం, చిన్నారుల ఆటపాటలతో స్థానిక నీలకంఠేశ్వర దేవస్థానం నుంచి ప్రారంభిస్తామన్నారు.

ఇంటర్వ్యూ

జోగు ప్రభుదాసు
అంశం : విద్య
ఎంఈఓ, మిరుదొడ్డి



మిరుదొడ్డి(దుబ్బాక):

ప్రశ్న: మండల పరిధిలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి?

ఎంఈఓ: మండల పరిధిలో 22 ప్రాథమిక పాఠశాలు, 3 ప్రాథమికోన్నత పాఠశాలు, 13 ఉన్నత పాఠశాలలు, ఒక తెలంగాణ మోడల్ స్కూల్, ఒక కస్తూర్బా బాలికల విద్యాలయం, ఒక తెలంగాణ సాంఘిక గురుకుల పాఠశాలలు ఉన్నాయి.

ప్రశ్న: ఎంత మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు?

ఎంఈఓ: ప్రాథమిక పాఠశాలలో 1527 మంది విద్యార్థులు, ప్రాథమికోన్నత పాఠశాలలో 216 మంది, ఉన్నత పాఠశాలలో 1701 మంది, కేజీబీవీలో 178 మంది, మోడల్ స్కూల్‌లో 500 మంది, గురుకుల పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

ప్రశ్న: మండల పరిధిలో ఎన్ని ప్రైవేటు పాఠశాలు, కళాశాలలు ఉన్నాయి? అందులో ఎంత మంది విద్యను అభ్యసిస్తున్నారు?

ఎంఈఓ: మండల పరిధిలో 9 ప్రైవేటు పాఠశాలలు, 2 ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. అందులో 7 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 552 మంది, 2 ఉన్నత పాఠశాలల్లో 429 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

ప్రశ్న: ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతమంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు?

ఎంఈఓ: ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 82 మంది ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల్లో 120 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు.

ప్రశ్న: ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి?

ఎంఈఓ: ప్రస్తుతం మండల పరిధిలో 4 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ప్రశ్న: ఎంతమంది విద్యా వలంటీర్లను నియమించారు?

ఎంఈఓ: 2017–18 విద్యా సంవత్సరానికి గాను 17 మంది విద్యా వలంటీర్లను నియమించాం.

ప్రశ్న: ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారా?

ఎంఈఓ: అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశాం.

ప్రశ్న: స్కూల్ యూనిఫారాలు అందించారా?

ఎంఈఓ: రెండు జతల స్కూల్ యూనిఫారాలను త్వరలోనే అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: మధ్యాహ్న భోజన నిర్వహణ ఎలా ఉంది?

ఎంఈఓ: అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం. మధ్యాహ్న భోజన కార్మికులకు జూలై 2017 వరకు పారితోషికం వంట బిల్లులు చెల్లించాం.

ప్రశ్న: పాఠశాలలకు ఎన్నివంట గదులు మంజూరయ్యాయి?

ఎంఈఓ: 17 పాఠశాలలకు వంట గదులు మంజూరయ్యాయి.





జగదేవ్‌పూర్ మండలంలోని తిగుల్ నుంచి బీజీ వెంకటాపూర్ మీదుగా కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వల నిర్మాణ పనులు చేస్తున్నారు. పొలాలకు వెళ్లే కాల్వ పక్కన కరెంట్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురుస్తున్న వర్షానికి మట్టి కొట్టుకపోయి స్తంభం సమీపంలో పెద్ద కయ్య ఏర్పడింది. ఇదిలాగే ఉంటే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

స్వచ్ఛతకు చిరునామా 'ధర్మారం'

- అన్ని రంగాల్లో ఆదర్శం
- రూ.కోట్ల నిధులతో అభివృద్ధి

జగదేవ్‌పూర్(గజ్వేల్):

ఇంటింటికీ మరుగుదోడ్డి..చెత్త చెదారం లేని రోడ్లు..స్వచ్ఛతకు చిరునామాగా నిలుస్తుంది మండలంలోని ధర్మారం. ఊరి పేరులోనే ధర్మం ఉన్నట్లు గ్రామ ప్రజలు కూడా ధర్మం వైపు మొగ్గుచూపుతారు. నాడు నిర్మల్‌పురస్కార్ ఆవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న గ్రామం నేడు ఉత్తమ గ్రామ పంచాయతీగా ఆవార్డును అందుకోవాలన్న తపనతో అభివృద్ధిలో పరుగెడుతోంది.

ధార్మరంలో మొత్తం 800 జానాభా ఉంటుంది. 215 కుటుంబాలు ఉన్నాయి. 1,260 ఎకరాల సాగు భూమి ఉండగా, అందులో 800 ఎకరాలు సాగులో ఉంది. ఇక్కడ ప్రధాన వృత్తి వ్యవసాయమే. మండల సరిహద్దు గ్రామం అయినందున గతంలో అభివృద్ధికి అమాడదూరంగా ఉన్నా ఈ గ్రామం, రానురాను అభివృద్ధికి చిరునామాగా మారింది. ప్రస్తుతం గ్రామంలో ఏ కాలనీలో చూసిన చెత్త లేని సీసీ రోడ్లు కనిపిస్తాయి.



ధర్మారం గ్రామం వ్యూ

గ్రామస్తులు ఐక్యంగా..

గ్రామంలో సుమారు ఇప్పటి వరకు రూ.2 కోట్ల నిధులతో అభివృద్ధి జరిగింది. రూ.12 లక్షలతో మహిళా సంక్షేమ భవనం, రూ.75 లక్షలతో సీసీ రోడ్లు, రూ.5 లక్షలతో పాఠశాల ప్రహరీ , రూ.20 లక్షలతో వైకుంఠ దామం, రూ.25 లక్షలతో ఫంక్షన్‌హాల్, రూ.10 లక్షలతో పైపులైన్, రూ.15 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం, నిర్మాణ పనులు చేపట్టారు. ఫంక్షన్‌హాల్, వైకుంఠదామం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అలాగే ధర్మారం నుంచి వర్ధరాజ్‌పూర్ వయా వీరారెడ్డిపల్లి వరకు రూ. 3 కోట్ల నిధులతో మట్టి రోడ్డు బీటీ రోడ్డుగా మర్చారు.



నూతన గ్రామపంచాయతీ భవనం

వ్యవసాయమే జీవనాధారం..



మా గ్రామంలో ఎక్కువ శాతం వరి, పత్తి, కూరగాయలకు అనుకూలమైన భూములు ఉన్నాయి. మొక్కజొన్న తక్కువ సాగు చేసి ఎక్కువగా వరి, కూరగాయల సాగు చేస్తాం. గ్రామంలో రైతులు వరితో పాటు కూరగాయలు పండించి ప్రతి రోజు పట్నం మార్కెట్ తీసుకపోతూ ఉపాధి పొందుతున్నాం.

–మల్లేశం, గ్రామస్తుడు

ఉత్తమ పంచాయతీగా..



జిల్లాలోనే ధర్మారం గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుపుతూ వస్తున్నాం. సుమారు రూ.3 కోట్ల నిధులతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేశాం. ఈ గ్రామానికి సర్పంచ్‌గా ఉండడం నా అదృష్టం. గ్రామ ప్రజల సహాకారం మరువలేనిది.

–భారతమ్మ, సర్పంచ్

న్యూస్ బాక్స్

ఎర్రవల్లిలో శ్రమదానం

జగదేవ్‌పూర్(గజ్వేల్): సీఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లిలో ఆదివారం గ్రామస్తులు శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. ఉదయం సర్పంచ్ భాగ్య, వీడీసీ కమిటీ సభ్యులు, యువకులు కలిసి కాలనీలోని చెత్తను తొలగించారు. పలుగు, పార పట్టి పిచ్చిగడ్డిని తొలగించారు. అలాగే రోడ్లపై ఉన్న చెత్తను చీపుర్లతో శుభ్రం చేశారు. హరితహారంలో నాటిన మొక్కల చుట్టు పాదులు తీసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు బాల్‌రాజు, సత్తయ్య, భిక్షపతి, కృష్ణ, నవీన్, శ్రీశైలం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సాక్షరభారత్ పరీక్షలు ప్రశాంతం

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సాక్షరభారత్ రెండో విడత సార్వత్రిక అర్హత పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 23 గ్రామాల్లో మొత్తం 230 మంది నిరక్ష్యరాస్యులు ఉండగా పరీక్షలో 200 మంది పాల్గొన్నారని మండల కో ఆర్డినేటర్ జహాంగీర్ తెలిపారు. తిగుల్, మునిగడప, జగదేవ్‌పూర్, ఎర్రవల్లి, చేబర్తి, చాట్లపల్లి, ధర్మారం, వట్టిపల్లి, తిమ్మాపూర్, దౌలాపూర్, పీర్లపల్లి తదితర గ్రామాల్లో వీసీఓలు పరీక్షలు నిర్వహించారు. సూపర్‌వైజర్ నర్సింహారెడ్డి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.



పరీక్ష రాస్తున్న మహిళలు

అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ

గజ్వేల్‌రూరల్ : మండలం సింగాటం సర్పంచ్ దాసరి నర్సింలును అదే గ్రామానికి చెందిన ఊడెం మల్లారెడ్డి, ఏర్ల లక్ష్మణ్‌రెడ్డి, ఏర్ల లింగారెడ్డి, తాటికొండ రాంరెడ్డి, కీసర చిన్న లింగాగౌడ్, తాటికొండ సంజీవరెడ్డి, ఇప్ప రాంచంద్రంలు కులం పేరుతో దూషించారని నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. దీనికి సంబంధించి ఆదివారం గజ్వేల్ ఇన్‌చార్జి ఏసీపీ నర్సింహారెడ్డి విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఈ కేసులో సాక్షులుగా ఉన్న వారిని పిలిపించి విచారించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సీఐ సతీశ్, ఎస్ఐ కమలాకర్‌లు ఉన్నారు.

ఎరుకల సంక్షేమానికి కృషి చేయాలి

గజ్వేల్‌రూరల్ : పందుల పెంపకమే జీవనాధారంగా గడుపుతున్న ఏకలవ్య(ఎరుకల) కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షులు కూరాకుల వెంకటసాయికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో ఏకలవ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వర్గల్ మండల అధ్యక్షుడు బానపురం వెంకటేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం తెల్ల పందుల పెంపకం గురించి నూతనంగా చేపట్టిన పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని కోరారు. కార్యక్రమంలో గజ్వేల్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా కూరాకుల వెంకట సాయికుమార్, ఉపాధ్యక్షుడిగా నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా గాలయ్య, కార్యదర్శిగా దుర్గయ్య, యాదగిరిలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కూరాకుల సాయిబాబా తదితరులున్నారు.



నూతన కమిటీతో సభ్యులు

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

గజ్వేల్‌రూరల్ : స్వర్గీయ రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని స్థానిక కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ అతిథిగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కార్యదర్శి చాడ రామరాజుశర్మ, సర్ధార్‌ఖాన్, కప్పర భానుప్రకాష్‌రావు, గాలెంక నర్సింలు, హకీం, లక్ష్మారెడ్డి, ఎక్బాల్, నర్సింహాచారి, చంద్రం, శ్రీనివాస్, రాజు, ఐలయ్య, ప్రేమ్‌కుమార్, లక్ష్మణ్, బాల్‌కోటి, దుర్గి రాజు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

లోకల్ వాయిస్

గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

వర్గల్(గజ్వేల్): మా గ్రామంలో గ్రంథాలయం లేదు. పత్రికలు చదివితే లోకజ్ఞానం తెలుస్తుంది. చదువు జ్ఞాపక శక్తిని పెంచుతుంది. వీటన్నిటికి గ్రంథాలయాలు దోహదపడుతాయి. యువత చెడు వ్యసనాల నుంచి మంచి వైపు అడుగులేస్తారు. ఇందుకు అనుగుణంగా మాగ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.



–గమ్లిపురం యాదగిరి, మజీద్‌పల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయకి
(శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:(సంతోష్)
జయ జానకి నాయకి
11.00,2.00, 6.00, 9.00
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00
నేనేరాజు నేనే మంత్రి (యాదగిరి)

న్యూస్ బాక్స్

మొక్కలను సంరక్షించాలి



మొక్కలను పరిశీలిస్తున్న హన్మంతరావు

గజ్వేల్ : మొక్కలు నాటడమే కాదు...పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని 'గడా' (గజ్వేల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ) ఓఎస్డీ హన్మంతరావు పిలుపునిచ్చారు. ఆదివారం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ రోడ్డుకు ఇరు పక్కల నాటుతున్న మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 'హరితహారం' లక్ష్యానికి మించి మొక్కలు నాటాలని సీఎం కేసీఆర్ ఆదేశాలిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆశయాలకనుగుణంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమస్థాయిలో చేపట్టాల్సిన అవసరముందన్నారు. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ రోడ్డుకు ఇరు పక్కల చేపడుతున్న మొక్కలను సంరక్షించి నగర పంచాయతీని అందంగా తీర్చిదిద్దాలన్నారు.

వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



గజ్వేల్‌రూరల్ : గజ్వేల్ పట్టణంలోని శ్రీగోదా పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిత్యకల్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయంలో విశేష కల్యాణ మహోత్సవంలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఒడిబియ్యం, తలంబ్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి శేషం శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ శ్రావణమాసం ముగింపు సందర్భంగా సోమవారం నిత్య కల్యాణ మహోత్సవాలు ముగియనున్నట్లు తెలిపారు.



భూమికి పచ్చాని రంగేసినట్టు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంటలకు ప్రాణం వచ్చింది. రైతున్నల గుండెలకు ఊపిరొచ్చింది. ప్రస్తుతం ఏ పల్లెలో చూసినా పంటలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. మొక్కజొన్న, పత్తి పంటలు పుడమితల్లిని ముద్దాడినట్లు, భూమికి రంగేసినట్లు పచ్చదనం పరుచుకున్నాయి.

–జగదేవ్‌పూర్(గజ్వేల్)

వైభవంగా బోనాలు

- గ్రామదేవతలకు మొక్కులు తీర్చుకున్న భక్తులు



రిమ్మనగూడలో బోనాలతో వెళ్తున్న మహిళలు



మహంకాళీ తల్లికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

గజ్వేల్: గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో ఆదివారం బోనాల పండుగను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ బోనాల ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఈ ఊరేగింపు సాగింది. అనంతరం గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. సర్పంచ్ పోషి చిన్న రాములు, గ్రామ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్) : మండల పరిధిలోని బందారంలో కులస్తుల ఇష్టదైవమైన మహంకాళమ్మ తల్లికి శ్రావణ మాసం చివరి ఆదివారం రోజున రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. అలాగే కుకునూరుపల్లి, మధిర, బొబ్బాయిపల్లిలో శ్రావణ మాసం సందర్భంగా గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు. మధ్యాహ్నం డప్పు చప్పుళ్ల, బైండ్ల వారి ఆటా పాటలు, శివసత్తుల పూనకాల మధ్యన బోనాలనే ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామం సుభిక్ష్యంగా ఉండాలంటూ మహంకాళి దేవతను వేడుకున్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, హరిజన కులస్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోల సద్గుణ, రవీందర్, శ్రీనివాస్, మహేందర్, లక్ష్మి, మహేశ్వరీ, భవాని పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



ఒక చోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు

గజ్వేల్‌రూరల్ : వారు చదివిన సమయంలో జరిగిన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు 1998–99 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు. గజ్వేల్ పట్టణంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం పూర్వ విద్యార్థులంతా ఒకే చోట కలుసుకున్నారు. నాటి సంతోష సమయం మళ్లీ రాదంటూ కలుసుకున్న 60మంది ప్రస్తుతం ఎవరెవరు ఏమేం చేస్తుంటారనే విషయాలను తెలుసుకున్నారు. ఇలాంటి రోజు మళ్ళీ రావాలని... అందరు కలిసి సుఖసంతోషాలతో మెలగాలని ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వేణు, నరేందర్‌రెడ్డి, నరేష్, విజయ్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

శంభుని సన్నిధిలో అభిషేకాలు



అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

వర్గల్(గజ్వేల్): వర్గల్ శంభుని కొండల్లో వెలసిన స్వయం సిద్ధ శంభులింగేశ్వరాలయంలో ఆదివారం మాస శివరాత్రి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు జరిగాయి. ఈ విశేష పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తరించారు. ఆలయ వర్గాలు భక్తులకు అన్నదానం చేసారు.

Zone Guide

23న పీఆర్టీయూ మండల సర్వసభ్య సమావేశం

ములుగు(గజ్వేల్): ఈ నెల 23న మధ్యాహ్నం 2 గంటలకు ములుగు కేఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో పీఆర్టీయూ మండల శాఖ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నటుల ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎం.ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. నర్సింహారెడ్డిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 2017– 2019 సంవత్సరాలకు గానూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 2016–17లో 10వ తరగతిలో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రతిభా అవార్డులను ప్రదానం చేయనున్నారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. ఇంద్రసేనారెడ్డి, కె.నరెందర్‌రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి సభ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

కొండపాకః (గజ్వేల్): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని దుద్దెడలోని ఓ పంక్షన్ హాల్లో పీఆర్టీయూ మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. విద్యావ్యవస్థలో ఉమ్మడి సర్విస్ రూల్స్‌ను రాష్ట్రపతిచే ఆమోదం పొందిందన్నారు. ఈ క్రమంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు సత్యానారాయణరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, మల్లారెడ్డి, హనుమారెడ్డి, జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



దామోదర్‌రెడ్డి
అంశం: కార్పొరేషన్ రుణాలు
ఎంపీడీఓ, గజ్వేల్

సాక్షి: గజ్వేల్ మండలానికి ఈ ఆర్థిక సంవత్సరానికి ఎన్ని రుణ యూనిట్లు మంజూరయ్యాయి ?

అధికారి: ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి పథకం కింద 42యూనిట్లు మంజూరయ్యాయి. ఇప్పటికే సుమారుగా 200ల వరకు దరఖాస్తులు వచ్చాయి. ఇంకా ఎవరైనా ఉంటే 21వ తేదీ మధ్యాహ్నం వరకు దరఖాస్తు చేసుకొవచ్చు.

సాక్షి: లబ్ధిదారులకు ఎంతవరకు సబ్సిడీ రుణాలు ఇస్తారు?

అధికారి: నిరుద్యోగ ఎస్సీ యువతీ, యువకులకు స్వయం ఉపాధి పథకం కింద రూ. లక్ష నుంచి రూ. 5లక్షల వరకు సబ్సిడీ రుణాన్ని అందించడం జరుగుతుంది. ఇందుకు 80శాతం వరకు సబ్సిడీ వర్తిస్తుంది.

సాక్షి: లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారు ?

అధికారి: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం మీసేవ లేదా నేరుగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ధ్రువపత్రాలను పరిశీలించడం జరుగుతుంది. అయితే గత ఐదేళ్ల కాలంలో ఎలాంటి రుణం పొందని వారిని మాత్రమే ఎంపిక చేస్తాం.

సాక్షి: ఎన్ని బ్యాంకుల పరిధిలో లబ్ధిదారులకు రుణాలను అందిస్తారు ?

అధికారి: మండలంలో ఎస్సీ కార్పొరేషన్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 8 బ్యాంకుల పరిధిలో 42 యూనిట్లు ఉన్నాయి. త్వరలోనే ఆయా బ్యాంకుల అధికారులతో మాట్లాడి ఇంటర్వ్యూ తేదీలను ప్రకటిస్తాం. అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేసి వాటిని సెప్టెంబర్ 6లోగా సోషల్ వెల్ఫేర్ అధికారికి పంపిస్తాం.

–గజ్వేల్‌రూరల్

కనిపించని కల్వర్టు



హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ శివారులోని సెయింట్ జోసఫ్ స్కూల్ వద్ద రోడ్డు పక్కన ఉన్న కల్వర్టుపై చెట్ల కొమ్మలు పడటంతో కనిపించక పోవడంతో ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి చెట్ల కొమ్మలు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9490977500

న్యూస్ బాక్స్

డాక్టర్ రామయ్య, లక్ష్మికి ఘన సన్మానం

హుస్నాబాద్: హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ పద్మభూషణ్ దరిపెల్లి రామయ్య, లక్ష్మిని ఘనంగా సన్మానించినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిడిశెట్టి రాజు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..లక్షల మొక్కలు నాటి వృక్షాలుగా చేయుటలో ముఖ్యభూమికను పోషించిన రామయ్య స్ఫూర్తిని గుర్తించి సీఎం కేసీఆర్ పద్మశ్రీ అవార్డుతో గౌరవించడం సంతోషకరమన్నారు. కుమ్మర కులంలో రామయ్య జన్మించినందుకు గర్వపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నమిలికొండ రాజయ్య, నమిలికొండ అయిలయ్య, కానుగుల మోహన్, రమేష్, భూమయ్యచ శంకర్, మల్లయ్య పాల్గొన్నారు.

ఆరోపణలు, ప్రత్యారోపణలు మానండి


హుస్నాబాద్: ఇటీవల పట్టణంలో జరిగిన మంత్రి హరీశ్‌రావు పర్యటన అనంతరం గౌరవెల్లితో పాటు పలు అంశాలపై అధికార టీఆర్‌ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరిపై మరొకరు చేసుకుంటున్న ఆరోపణలు, ప్రత్యారోపణలు మాని అభివృద్ధికి పాటు పడాలని హుస్నాబాద్ మండల జేఏసీ చైర్మన్ వడ్డెపల్లి మల్లేశం సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ సబ్సిడీ ట్రాక్టర్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌లో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపనలు, సవాల్‌పై టీఆర్‌ఎస్ నేతలు తమ చిత్తశుద్ధిని చాటుకొని పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. పరస్పర ఆరోపణలతో వాస్తవమేదో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారన్నారు. ప్రజలను, ప్రతిపక్షాలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేసినప్పుడే ఈ ఘర్షణ వైఖరి తలెత్తదన్నారు. అభివృద్ధి పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని మల్లేశం సూచించారు. కార్యక్రమంలో జేఏసీ మండల కో చైర్మన్ చింతల రామచంద్రం, కో కన్వీనర్ సుదర్శనచారి, నాయకులు భాస్కరాచారి, భాషవేని మల్లేశం, నాగభూషణం, భూమయ్య పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

- మూడేళ్లయినా ముందుకు సాగని నగర పంచాయతీ కార్యాలయ నిర్మాణం
- శంకుస్థాపనతో ఆగిన రైతుబజార్ ఏర్పాటు
- టౌన్ హాల్, స్వశక్తి కార్యాలయ భవన నిర్మాణాలకు సైతం నిధులు మంజూరు
- అన్ని నిర్మాణాలకు స్థల కొరతే అడ్డంకి

నిధులున్నా.. స్థలాల్లేవ్..!

రైతు బజారు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు(ఫైల్)



హుస్నాబాద్: పక్కాగా సర్కార్ కార్యాలయాలను నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికి స్థలాలు దొరకక నిర్మాణాలు జరగడం లేదు. దీంతో నిర్మాణాలకు విడుదలైన నిధులు మురుగుతున్నాయి. హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ భూములు లేకపోవడం, ఎవరైనా భూములు అమ్మడానికి ముందుకు వచ్చినా రాజధానిలో లేని ధరలు ఇక్కడ పలుకుతుండటంతో వాటిని కొనలేని సరిస్థితి నెలకొంది. నగర పంచాయతీ భవన నిర్మాణం కోసం రూ.50 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసి మూడేళ్లు గడిచినా స్థల సేకరణ సమస్య తలెత్తి నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ఈ భవన నిర్మాణం కోసం పలు మార్లు స్థలం వెతికినా అధికార పార్టీ నేతల మధ్య సమన్వయం కొరవడటంతో పనులు ముందుకు సాగడం లేదు. ప్రస్తుతం ఉన్న డిగ్రీ కళాశాల, మోడల్ స్కూల్ సమీపంలో ఉన్న స్థలాలను అధికారులు పరిశీలించారు. ఇంత వరకు స్థలం విషయంలో ఓ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. అదే విధంగా నగర పంచాయతీ భవనాన్ని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మించాలని కొందరు సూచించగా, ఆఫీస్ రోడ్‌లోని ప్రజలతో పాటు కొందరు కౌన్సిలర్లు వ్యతిరేఖించారు. ఓ కౌన్సిలర్ నగర పంచాయతీ భవనాన్ని ఆఫీస్ రోడ్‌లోనే నిర్మించాలని ఎట్టి పరిస్థితిలో మరో చోటుకు తరలించవద్దని తమ వార్డు ప్రజలతో నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. చివరకు ఆఫీస్ రోడ్‌లోని ప్రజల సెంటిమెంట్‌ను గుర్తించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్ జోక్యం చేసుకొని ప్రస్తుతం ఉన్న నగర పంచాయతీ భవన స్థానంలోనే కొత్త భవనం నిర్మించాలని ఆదేశించారు. ఈ నిర్ణయం తీసుకొని దాదాపు ఆరు నెలలు గడుస్తున్నా నేటికి భవన నిర్మాణానికి అడుగులు ముందుకు పడలేదు. ఇదిలా ఉంటే పట్టణంలోని ఎల్లమ్మ దేవాలయం సమీపంలో రైతు బజార్ నిర్మించేందుకు రూ.20లక్షలు మంజూరయ్యాయి. ఈ స్థలం దేవాలయానికి సంబంధించిందని, భవిష్యత్‌లో టెంపుల్ అభివృద్ధి దృష్ట్యా ఈ స్థలాన్ని ఇవ్వలేమని గౌడ కులస్తులు అభ్యంతరం తెలపారు. దీంతో మంత్రి హరీష్‌రావు చేసిన శంకుస్థాపన తప్ప మరో అడుగు ముందుకు పడలేదు. అధికారు లు, ప్రజా ప్రతినిధులు ఇంకా స్థల అన్వేషణలోనే ఉన్నారు. స్వశక్తి మహిళా బిల్డింగ్ కోసం ప్రభుత్వం రూ.25 లక్షలు మంజూరు చేసింది. దీని కోసం ఎమ్మె ల్యే ఎకరం భూమిని ఇస్తామని ప్రకటించి, స్థలాన్ని సేకరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించినా నేటికి అమలు కాలేదు. హుస్నాబాద్ పట్టణంలో ఉ పాధ్యాయులు, కవులు, కళాకారులతో పాటు ఇతర వర్గాల ప్రజలు సమావేశాలు, సభలు పెట్టుకునేందు కు టౌన్‌హాల్ నిర్మిస్తామని, ప్రకటించిన మంత్రి హరీష్‌రావు ఇందుకు రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. టౌన్‌హాల్ నిర్మాణానికి స్థల కొరత ఏర్పడటంతో ఎక్కడ నిర్మించాలనే విషయంపై అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. సర్కార్ కార్యాలయాలకు నిధులు మంజూరై, శంకుస్థానలు చేసినా అవి శిలాఫలకాలకే పరిమితం అవుతున్నాయే తప్పా కార్యరూపం దాల్చడంలేదన్న చర్చ స్థానికంగా సాగుతోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి సర్కార్ భవన నిర్మాణాలకు స్థలాన్ని సేకరించి నిర్మాణాలకు మోక్షం కల్పించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

రాజీవ్‌గాంధీ గొప్ప పరిపాలనాదక్షుడు

హుస్నాబాద్: దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ గొప్ప పరిపాలనాదక్షుడని కరీంనగర్ డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి కొనియాడారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ 73, 74 వరాజ్యంగ సవరణ చేసి పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు పవర్ టూ పీపుల్స్ ప్రొగాం తీసుకువచ్చాడన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గురాల లింగారెడ్డి, కోమటి సత్యనారాయణ, అక్కు శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, వాల నవీన్, పచ్చిమట్ల సంపత్, హరిబాబు, అయూబ్, పచ్చిమట్ల రవీందర్, బూరుగు కిష్టస్వామి, మైల కొమురయ్య, దొంతబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.



హుస్నాబాద్: రాజీవ్ చిత్రపటానికి నేతల నివాళులు

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పొట్లపల్లిలో రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు కర్ర రవీందర్, గాలిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకటస్వామి, మల్లయ్య పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): మండలకేంద్రంలో ఎన్‌ఎస్‌యూఐ మండల నాయకుడు పాకల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 73 జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కిషోర్, కరుణకర్, నవీన్, శేఖర్, సంపత్, మహేశ్, అనిల్, రాంబాబు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఇళ్లపై తీగలు ఇంతేనా?


హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలతో ప్రమాదకరంగా ఉంది. వైర్ల తొలగింపుకు టెండర్లు పూర్తి అయినప్పటికీ పనులు చేపట్టడం లేదు. మెయిన్‌రోడ్ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. అధికారులు స్పందించి వాటిని వెంటనే తొలగించాలి.



– గాదెపాక రవీందర్, కౌన్సిలర్, హుస్నాబాద్



వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
గౌతమ్‌నంద
వెంకటేశ్వర కళామందిర్:
మాయామాల్
(భీమదేవరపల్లి)
అన్నపూర్ణ టాకీస్:
నక్షత్రం
(ముల్కనూర్)



ఆర్యవైశ్యుల..
ఆత్మీయ సమ్మేళనం..

పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఆర్యవైశ్యులు శివారులోని మామిడి తోటలో వనభోజనాలకు వెళ్లారు. సాయంత్రం వరకు వివిధ ఆటలు ఆడుతూ ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బెజుగం బాలకిష్టయ్య, కొండ్లె రాజు, నీరుమల్ల రవీందర్, నీరుమల్ల శ్రీనివాస్, జిల్లా కిరణ్, సతీష్ పాల్గొన్నారు. -హుస్నాబాద్

తీజ్ ఉత్సవాలకు మంత్రి, ఎంపీకి ఆహ్వానం



కరీంనగర్ ఎంపీ వినోద్‌కు ఆహ్వానపత్రం అందిస్తున్న ఎంపీపీ మంగ

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ పట్టణంలో ఈ నెల 24న గిరిజనుల జరుపుకునే తీజ్ ఉత్సవాలకు మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌ను ఆహ్వానించినట్లు ఎంపీపీ భూక్య మంగ ఆదివారం తెలిపారు. గిరిజనుల పెద్ద పండగగా జరుపుకొనే తీజ్ ఉత్సవాలను హుస్నాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఎంపీపీ చెప్పారు. ఉత్సవాలకు మంత్రి హరీశ్‌రావు, ఎంపీ వినోద్‌కుమార్‌తో పాటు ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ హాజరవుతారని చెప్పారు. ఉమ్మడి మండలంలోని గిరిజనులు సంప్రదాయ వస్త్రధారణలో తీజ్ ఉత్సవాలలో పాల్గొన్నాలని ఆమె సూచించారు. వీరి వెంట ఉపాధ్యాయ సంఘం నాయకులు కిషన్‌నాయక్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పరీక్షలు రాసిన వయోజనులు



పరీక్షలు రాస్తున్న దృశ్యం

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో వయోజనులు చదువు గుర్తింపు కోసం ఎన్ఐఓఎస్ పరీక్షలు రాశారు. ఆదివారం హుస్నాబాద్ ఉమ్మడి మండలంలోని పోతారం(ఎస్), తోటపల్లి, గాంధీనగర్, మల్లంపల్లి, నాగారం, కుచనపల్లి, పందిల్ల గ్రామాలతో పాటు 31 గ్రామాల్లో పరీక్షలు నిర్వహించారు. సాక్షర భారత్ కేంద్రంలో చదువు నేర్చిన 330 నూతన అక్షరాస్యులు వారి చదువులకు గుర్తింపు పత్రాలను పొందుటకు ఎన్ఐఓఎస్ పరీక్షలకు హాజరయ్యారు. గ్రామానికి 10 వయోజనులు పరీక్షలు రాయాల్సి ఉండగా 260 మంది హాజరై పరీక్షలు రాసినట్లు మండల కోఆర్డినేటర్ బండి తిరుమల్‌రెడ్డి తెలిపారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిరెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని బీజేపీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి రాపాక బుచ్చిరెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ముందు ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క శాతం మందికి కూడా ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని కాంట్రాక్టర్ల పాలు చేస్తుందని మండిపడ్డారు. గ్రామాల్లో విచ్చల విడిగా రోడ్లను తవ్వి వదిలేసిన కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకునే దమ్ము, ధైర్యం అధికారులకు, అధికార పార్టీ నాయకులకు లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు ఇర్రి రాజిరెడ్డి, అన్నోజు కృష్ణమూర్తి, భూపాల్ రెడ్డి, సోగాల మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలి



మాట్లాడుతున్న వలుస సుభాష్

కోహెడ(హుస్నాబాద్): వినాయక నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాలల్లో మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలని సంకల్ప స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు వలుస సుభాష్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ..మట్టి వినాయకులను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. గత 12 ఏళ్లుగా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణం కాపాడటానికి అవగాహన కల్పిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా పలువురికి మట్టి వినాయక విగ్రహ ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిల్లి సంపత్‌కుమార్‌గౌడ్, కోనే శేఖర్, నారోజు కోటేశ్వరచారి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

అక్కన్నపేట(హుస్నాబాద్): ప్రజాసమస్యలు పరిష్కారంలో తెరాస ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రగతి శీల యువజన సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి పాముల కిషన్ ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ప్రజాసమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని లక్ష ఉద్యోగాలు ఎటపోయాయన్నారు. బీటెక్ పూర్తి చేసి నిరుద్యోగులు ఎంతో మంది రోడ్లపై తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు టీఆర్ఎస్ పాలన శాపంగా మారిందన్నారు. అధికారంలో ఉన్న వారు ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్నా సబ్సిడీ పథకాలను టీఆర్ఎస్ నాయకులే తీసుకుంటున్నారన్నారు. ప్రజల దరికి ప్రభుత్వ పథకాలు చేరడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని వింజపల్లిలో ఆదివారం బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో మ్యాక్స్‌క్యూర్ ఆస్పత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 160 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు దివాకర్, కిరణ్‌కుమార్, కరుణాకర్, బోనగిరి తిరుపతి, సర్పంచ్ పుష్పలత, ఉపసర్పంచ్ బద్దం కొండాల్‌రరెడ్డి, బాలవికాస ప్రతినిధులు రాజామౌళి, జితేందర్ పాల్గొన్నారు.

Zone Guide

23న భవన నిర్మాణ కార్మికుల సభ

హుస్నాబాద్: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 23న నిర్వహించనున్న భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం సభను విజయవంతం చేయాలని బీ.ఎన్.ఆర్.కె.ఎస్ నాయకులు ఆదివారం కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యచరణపై చర్చించనున్నట్లు వారు తెలిపారు. సభకు ముఖ్య అతిథిగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న హాజరు కానున్నట్లు చెప్పారు. నియోజకవర్గం నుంచి కార్మికులు అత్యధికంగా తరలిరావాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి బొల్లి హన్మంతు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండి కొమురయ్య, నాయకులు ముత్యాల రామస్వామి, బత్తుల పర్శరాములు, నమిలికొండ రాజు, ఓదయ్య, అంతయ్య కోరారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



పిచ్చిమొక్కలను తొలగిస్తున్న బాలవికాస ప్రతినిధులు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని కూరెల్లలో బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్తులకు సీజనల్ వాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలవికాస ప్రతినిధులు మాట్లాడుతూ..వర్షాకాలంలో ఇంటి ఆవరణంలో నీరు నిలవకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటికో మరుగుదొడ్డి, ఇంకుడు గుంత నిర్మించుకోవాలన్నారు. గ్రామం ఆదర్శంగా ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో నాయకులు పాము శ్రీకాంత్, బాలవికాస ప్రతినిధులు తిరుపతి, భిక్షపతి, ఎల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



అర్జున్

అంశం : విద్యార్థులకు యూనిఫాం

హుస్నాబాద్, ఎంఈఓ



ప్రశ్న: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారా ?

జవాబు: 2016–2017 సంవత్సరానిగాను పూర్తి స్థాయిలో పంపిణీ చేశాం. 2017–18 సంవత్సరానికి గాను 70శాతం యూనిఫాం పంపిణీ చేశాం.

ప్రశ్న: మిగితావి ఎప్పటి వరకు పంపిణీ చేస్తారు.

జవాబు: మరో వారం రోజుల్లో అన్ని పాఠశాలల విద్యార్థులకు దుస్తులు అందిస్తాం.

ప్రశ్న: కొలతలను ఎలా నిర్ణయిస్తారు ?

జవాబు: విద్యార్థుల క్లాసులను బట్టి దుస్తులను కుట్టిస్తున్నాం.

ప్రశ్న: ఈ ప్రక్రియ ఎలా సాగుతోంది?

జవాబు: ప్రభుత్వం ఆప్కో ద్వారా బట్టను కొనుగోలు చేసి ఇస్తుంది. కలెక్టర్ ఆదేశాల మేరకు దుస్తులు కుట్టేందుకు ఎవరి ఇవ్వాలో ఆయనే నిర్ణయిస్తారు. ఇందులో మా ప్రమేయం ఉండదు.

ప్రశ్న: కొన్ని పాఠశాలల్లో ఇతర దుస్తులను వాడుతున్నారని కొన్ని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

జవాబు: గవర్నమెంట్ పంపిణీ చేసే డ్రెస్సులను తప్పనిసరిగా ఆక్సెప్ట్ చేయాలి. తల్లిదండ్రులు, ఎస్ఎంసీ కమిటీ తీర్మానం మేరకు వేరే దుస్తులను వాడుకోవచ్చు.

-హుస్నాబాద్